

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


సన్‌రైజర్స్‌ను ముంచిన వైభవ్, ఆర్చర్




సంపుటి : 14 సంచిక : 148 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 28-05-2026 పేజీలు :12 వెల :03/-


# మహానాడు తొలిరోజు సక్సెస్

**- మహా సంబరం**

- మహానాడు తొలిరోజు విజయవంతమైందన్న సీఎం చంద్రబాబు
- ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహణ
- వర్చువల్‌గా హాజరైన 7.50 లక్షల మంది కార్యకర్తలు
- 23 నెలల పాలనపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాల నిర్దేశం
- స్త్రీ శక్తి, యువగళం వంటి తీర్మానాలపై చర్చ
- మంగళగిరిలో టీడీపీ హైబ్రిడ్ మహానాడు
- వచ్చే ఎన్నికల్లో 2024 విజయాన్ని పునరావృతం చేయాలని శ్రేణులకు చంద్రబాబు పిలుపు
- జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ నేతలకు సూచన
- రాబోయే తరం కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేసిన సీఎం



జిల్లా తెలుగు తమ్ముళ్లలో మహానాడు జోష్ కనిపించింది. మంగళగిరి టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో తొలిరోజు బుధవారం ఈ వేడుకలు నిర్వహించారు. భీమవరం, ఉండి, నరసాపురం, పాలకొల్లు, ఆచంట, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లోని 68 క్లస్టర్ల పరిధిలో కల్యాణ మండపాలు, పార్టీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్ల పరిసరాలు పసుపు జెండాల తోరణాల రెపరెపలతో కళకళలాడాయి. నియోజకవర్గానికి నాలుగు వేల నుంచి నాలుగు వేల 500 మంది చొప్పున మొత్తం క్లస్టర్లలో సుమారు 30 వేల మంది తమ్ముళ్లు, మహిళలు, యువత హాజరయ్యారు. పార్టీ ముఖ్య నేతలు జెండాలను ఆవిష్కరించి, ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. ఉదయం పది గంటలకు మహా నాడు వేడుకలు ప్రారంభం కాగా ఎండ వేడిమి పడకుండా భారీగా టెంట్లు, కుర్చీలు వేశారు. ప్రతిచోట ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం నాన్‌వెజ్‌తో భోజనాలు, కూలింగ్ వాటర్, మజ్జిగ అందజేత తదితర సకల సౌకర్యాలు ముఖ్య నేతల పర్యవేక్షణలో సాగాయి.ప్రతిచోట 300కు పైబడి నాయ కులు, కార్యకర్తలు హాజరు కావడంతో భారీ కూలర్లను ఏర్పా టుచేశారు. మధ్యాహ్నానికి గ్రామీణ ప్రాంతాల్లోని క్లస్టర్లలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఎల్‌ఈడీ స్క్రీన్లపై టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్, ఇతర నేతల ప్రసంగాలను ఆసక్తిగా తిలకించారు.నియోజకవర్గ పరిశీలకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, పర్యవేక్షించారు. ఇన్‌చార్జ్ తోట సీతారామలక్ష్మి భీమవరం పరిధిలోని క్లస్టర్లను పరిశీలించి క్యాడర్ ను ఉత్సాహపరిచారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం.

## కూటమితో పూర్తయిన ఓని రోడ్డు



కూటమి ప్రభుత్వ చొరవతో పాలకొండకు కూతవేటు దూరంలో ఉన్న ఓని రహదారి నిర్మాణం పూర్తయింది. దీంతో ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న దారి కష్టాలు తప్పాయని సంబరపడు తున్నారు. ఓని, గుడివాడ, స్కాట్‌దొరవలసలతో పాటు సీతంపేట మండలంలోని పలు గ్రామాలకు ఈ రోడ్డు కనెవిక్టీగా ఉంది.ఒకప్పుడు ఈ దారి పొడవునా గోతులు ఉండేవి. వర్షాకా లంలో చెరువును తలపించేది. గ్రామస్థులు రాకపోకలు సాగించ లేకపోయేవారు.

## ఉపాధికి యాప్‌సోపాలు

**- నిరాశతో వెనుదిరిగిన శ్రామికులు**

డుంబ్రిగుడ, మే 27 ఉపాధి హామీ పథకంలో నేషనల్ మొబైల్ మానెటరింగ్ సిస్టమ్ (ఎన్‌ఎంఎంఎస్)ను తీసుకురావడంతో ఉపాధి శ్రామికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ హాజరు నమోదు కాకపోవడంతో పని దొరక్క వెనుదిరగాల్సి వస్తోంది. బుధవారం డుంబ్రిగుడ మండలంలో ఇదే పరిస్థితి నెలకొంది. సాంకేతిక సమస్య వలన ఎన్‌ఎంఎంఎస్ యాప్ పని చేయకపోవడంతో ఉపాధి పని కోసం వచ్చిన శ్రామికులు గంటల తరబడి వేచి ఉన్నారు. అయినా ముఖ హాజరు నమోదు కాకపోవడంతో నిరాశతో ఇళ్లకు తిరుగుముఖం పట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ముఖ హాజరు పద్ధతిని తొలగించి పాత పద్ధతిలోనే ఉపాధి పనులు కొనసాగించాలని గిరిజనులు కోరుతున్నారు.



సాంకేతిక సమస్య వలన నమోదుకాని ముఖ హాజరు.

## ప్రభుత్వ బడులే భవితకు బాటలు

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలే సరైన వేదికలని బొమ్మన హాళ్ ఎంఈవో మల్లికార్జున అన్నారు. ప్రత్యేక కమిటీల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా యాడికి ఎంఈవో కాశప్ప, ఎంపీడీవో వీరరాజు తదితరులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుపై యాడికిలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంఈవో-2 సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రభుత్వ బడులే భావి తరాలకు స్ఫూర్తి. నేటి బాలలే రేపటి పౌరులు. బాల్యం పిల్లల హక్కు అన్న నానుడిని ప్రపంచం అలాగే సమాజం మర్చిపోకూడదు. బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్చాలి.



మనం ఎదగాలన్న, శక్తిగా మారాలన్న విద్య తోనే సాధ్యం. బడి బాట మనం భావి తరాలకు సూచించాలి.

## మహానాడు సందడి ఎన్టీఆర్ విగ్రహానికి హారతి

**ఎటు చూసినా పసుపు జెండాల రెపరెపలు**

**తిరుపతిలో ఎన్టీఆర్ విగ్రహానికి హారతి**



తెలుగుదేశం పార్టీ ఏటా జరుపుకునే మహానాడు వేడుకలు జిల్లా వ్యాప్తంగా బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పార్టీ కార్యాలయాలు, నియోజకవర్గ కేంద్రాలు, క్లస్టర్ సముదాయాలు పసుపు జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో కళకళలాడాయి. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలోనూ 10 నుంచి 12 క్లస్టర్లలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన సమావేశాలు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగాయి. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళు లర్పించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా వర్చువల్‌గా వీక్షించారు. నేతల ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు. తిరుపతి నగరంతో పాటు శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి, చంద్రగిరి, నగరి నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన 70 క్లస్టర్లలో మహానాడు సంబరం ఘనంగా జరిగింది. తిరుపతి పార్లమెంటు పనబాక లక్ష్మి, దివాకర రెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి సుగుణమ్మ, పరిశీలకురాలు పర్వీన్‌తాజ్ పలు క్లస్టర్లను సందర్శించారు.

## మంత్రి ఇలా కలలో మహానాడు కార్యక్రమం అట్టర్ ప్లాప్





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



"నంద్యాల మండలం పోలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పది గ్రామాలకు కలిపి నేడు నిర్వహించిన మహానాడు కార్యక్రమం నేతలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వినడానికి స్థానిక నాయకులు గానీ, కార్యకర్తలు గానీ కనీసం మొహం చాటేశారు. దీంతో ఖాళీ కుర్చీలకే చంద్రబాబు ప్రసంగం అంకితమైంది. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు కొట్టొచ్చినట్లు కనబడింది. అలాగే నంద్యాల టీడీపి నాయకుల తీరు, అంతర్గత విబేధాలు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి."

## వయోవృద్ధుల సహాయ సమస్త చైర్మన్ గడుపూటి నారాయణస్వామికి సన్మానం





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల జిల్లా , నంద్యాల నియోజకవర్గ అబ్సర్వర్ గా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ శ్రీ గడుపూటి నారాయణస్వామి డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరఫున మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువ పూలమాల తో సన్మానం చేసి, కేక్ కటింగ్ చేసి, గడుపూటి నారాయణ స్వామి దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తించి కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లా నంద్యాల నియోజకవర్గ పరిశీలునిగా నియమించినందుకు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరఫున అధ్యక్షులు డీపీ. మస్తాన్ వలి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు టిడిపి మహిళా నాయకురాలు వహీదా , యువ నాయకులు ఖాదర్ బాషా , డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు మనన్, ఖాదర్ బాషా, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ నాయకులు మురహరి రావు, అబ్దుల్ జలీల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళాకారుడు, విప్లవ నటుడు మాదాల రంగారావు ఆశయాలను కొనసాగించేందుకు నేటి యువత నడుము కట్టి ముందుకు సాగాలి. సిపిఐ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
(

ప్రజా కళాకారుడు విప్లవ నటుడు మాదాల రంగారావు ఆశయాలను నేటి యువత కొనసాగేందుకు నడుము కట్టి కదలా లని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మాదాల రంగారావు ఎనిమిదో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి మురళీధర్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు. ఇస్కఫ్ అధ్యక్ష కార్యదర్శులు షణ్ముఖరావు ఎస్ రియాజ్ ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ధనుంజయ్. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ. సరోజమ్మ ప్రమీలమ్మ రవి. సుమంత్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదాల రంగారావు. తెలుగు సినిమా నిర్మాత, దర్శకుడు, నటుడు. వామపక్ష భావజాలం కలిగిన ఈయన అవినీతి, అణిచివేత లాంటి సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ అనేక సినిమాలు రూపొందించారని నవతరం ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థ స్థాపించాడు. మరో కురుక్షేత్రం, యువతరం కదిలింది, ఎర్రమల్లెలు, విప్లవశంఖం, నవోదయం, మహాప్రస్థానం, తొలిపొద్దు, ప్రజాశక్తి, బలిపీఠంపై భారతనారి, ఎర్రపావురాలు, స్వరాజ్యం, జనం మనం వంటి సినిమాల్లో నటించారని అన్నారు. మాదాల రంగారావు తన చిత్రాలలోని నాంపల్లి స్టేషన్ కాడా రాజా లింగో, కాలేజీ కుర్రవాడ కులాసాగా తిరిగేటోడా, అమరవీరులెందరో అనే పాటలు అత్యంత



ప్రజాదరణను పొందాయని ప్రకాశం జిల్లా మైనం పాడు మాదాల స్వగ్రామంలో 1948 మే 25న ఆయన జన్మించాడు. ప్రజా నాట్యమండలి లో క్రియాశీలక సభ్యుడిగా ఉన్నారని . మరో ప్రముఖ దర్శకుడు టి. కృష్ణ, నిర్మాత పోకూరి బాబురావు ఈయన సహోధ్యాయిలు. రంగారావు కొడుకు మాదాల రవి. తండ్రి సినిమాల్లో బాల నటుడిగా నటించాడు. 1980-90 దశకంలో సామాజిక విప్లవ సినిమాలతో తెరపై సంచలనం సృష్టించాడు. వామపక్ష సిద్ధాంతాలకు అండదండగా తాను నిర్మించిన చిత్రాల ద్వారా వచ్చిన లాభాన్ని ప్రజా ఉద్యమాలకు ప్రజల కోసం విరాళంగా ఇచ్చేవారని . మారుతున్న పరిస్థితుల్లో కూడా నమ్ముకొన్న సిద్ధాంతాలను తుదిశ్వాస వరకు విడవలేదని ఆయన ఆసన సాధన కోసం నేటి యువత ప్రజలు కొనసాగేందుకు ముందుకు సాగాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

## -కల్లూరు ఎంఈఓ ఎం. శ్రీనివాసులు

**బడి వయసు పిల్లలను పనులకు పంపితే చర్యలు**

**ఫీజుల నియంత్రణకు మే 31 లోగా వివరాలు సమర్పించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కల్లూరు మండలంలోని వివిధ గ్రామాలు, వార్డులలో నివసిస్తున్న ప్రజలు తమ కుటుంబాల్లోని 5 నుండి 15 సంవత్సరాల వయసు గల పిల్లలందరినీ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి (వీజూ) ఎం. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యాసంవత్సరానికి (2026-27) అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను (ఎవీ) సంప్రదించి, తమ పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. డ్రాపౌట్లను అరికడదాం..బడి వయసు కలిగిన 5 నుండి 15 ఏళ్ల లోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ పొలం పనులకు తీసుకెళ్లకూడదని ఎంఈఓ స్పష్టం చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లను (బడి మానేసే వారి సంఖ్యను) పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు కఠిన ఆదేశాలు.. విద్యాశాఖ నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని ఎంఈఓ హెచ్చరించారు. ఈ మేరకు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్ఎంలు మరియు తల్లిదండ్రులకు పలు ముఖ్య సూచనలు చేశారు: ఫీజుల నియంత్రణ: పాఠశాల యాజమాన్యం మరియు సొసైటీ సభ్యులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, తీర్మానం చేసిన తర్వాతనే ఫీజులు వసూలు చేయాలి. అదనపు ఫీజులు వసూలు చేస్తే సహించేది లేదు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు వసూలు చేసే ఫీజుల వివరాలను, తీర్మాన పత్రాన్ని ఈ నెల 31 (31-05-2026) లోపు ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలి. గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్చవద్దు: ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చరాదని, అవసరమైతే పాఠశాల గుర్తింపు పత్రాన్ని అడిగి చూసుకోవాలని సూచించారు. ఎక్కడైనా గుర్తింపు లేని పాఠశాలలు ఉంటే వెంటనే ఎంఈఓ, డివైఈఓ లేదా డీఈఓ గారికి సమాచారం అందించాలన్నారు. నోటీస్ బోర్డులో వివరాలు: ప్రతి ప్రైవేట్ పాఠశాల నోటీస్ బోర్డులో పాఠశాల గుర్తింపు పత్రం, ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల విద్యార్హతల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలి. పాఠశాలల్లో అన్-ట్రైన్డ్ (శిక్షణ లేని) టీచర్లు ఉండకూడదు. నిష్పత్తి ప్రకారం సెక్షన్లు: ప్రాథమిక పాఠశాలల్లో 1:30, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1:35, హైస్కూళ్లలో 1:40



నిష్పత్తి ప్రకారం విద్యార్థుల సెక్షన్లను విభజించాలి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు, యూపీ స్కూళ్లలో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలి. రెండు చోట్ల ఆన్‌లైన్ చేస్తే నేరం: ఒక పాఠశాలలో విద్యార్థి భౌతికంగా ఉంటూ, నిబంధనలకు విరుద్ధంగా మరొక పాఠశాల యుడైస్ ఆన్‌లైన్‌లో చూపిస్తే అటువంటి పాఠశాలలపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండు నెలల్లో అనుమతుల రద్దు: 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రికార్డుల గుర్తింపు రెన్యూవల్ చేసుకోని పాఠశాలలు తక్షణమే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని, హార్డ్ కాపీని ఎంఈఓ ఆఫీసులో సమర్పించాలన్నారు. లేనిచో 2026-27 విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల గుర్తింపు రద్దవుతుందని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతులు తప్పనిసరి: ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా పాఠశాలలను షిఫ్టింగ్ చేయడం గానీ, అమ్మడం, కొనడం లాంటివి చేయరాదని, ప్రీ-ప్రైమరీ పాఠశాలలు నిర్వహించే వారు తప్పనిసరిగా ఎంఈఓ ద్వారా డీఈఓ అనుమతి పొందాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతే ముఖ్యం..రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల శ్రేయస్సు కొరకు పాఠశాలల్లోని శిథిలావస్థలో ఉన్న గోడలు, షెడ్లకు తక్షణమే మరమ్మతులు చేయించి సేఫ్టీగా ఉంచాలని కరస్పాండెంట్లను ఆదేశించారు. అలాగే స్కూల్ బస్సులకు ఆర్టీఓ ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాలని, లైసెన్స్ కలిగిన డ్రైవర్లను, క్లీనర్లను మాత్రమే నియమించుకోవాలని సూచించారు. విద్యార్థుల సురక్షితమైన విద్యాసంవత్సరానికి పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ఎంఈఓ ఎం. శ్రీనివాసులు ఆ ప్రకటనలో కోరారు.

# మూడేళ్లుగా ముగ్గురు తమిళనాడు వాసుల అదృశ్యం

**-ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల కన్నీటి విన్నపం**
**విజయవాడలో ఏపీ సమాచార శాఖ పత్రికా ప్రకటన విడుదల -తండ్రి, కుమారుడు, వృద్ధ మహిళ కోసం వెతుకులాట -సమాచారం తెలిస్తే క్రైమ్ బ్రాంచ్ లేదా కుటుంబ సభ్యులకు తెలపాలని విజ్ఞప్తి**


ఆర్. సశ్వంత్ రాజేష్ | డి. రాజేష్ కుమార్ | డి. లలిత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కుటుంబ సమస్యల కారణంగా ఇల్లు వదిలి వెళ్లి, గత మూడేళ్లుగా కనిపించకుండా పోయిన ముగ్గురు తమిళనాడు వాసుల ఆచూకీ కోసం వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. ఈ అదృశ్యం ఘటనపై ప్రజల సహకారాన్ని కోరుతూ తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ డీఎస్పీ బి. సురేష్ పాండ్యన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేయగా, దానిని ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ ఇక్కడ పత్రికలకు జారీ చేసింది. మూడేళ్ల క్రితం ఏం జరిగిందంటే..తమిళనాడు రాష్ట్రం రాణిపేట జిల్లా, అరక్కోణం రోడ్డు పరిధిలోని సోలింఘర్ గ్రామానికి చెందిన డి. రాజేష్ కుమార్ (39), ఆయన కుమారుడు ఆర్. సశ్వంత్ రాజేష్ (7), తల్లి డి. లలిత (65)లు గత 2022 నవంబర్ 13వ తేదీ నుండి కనిపించకుండా పోయారు. కుటుంబంలో తలెత్తిన కొన్ని సమస్యల కారణంగా రాజేష్ కుమార్ తన కుమారుడిని, తల్లిని తీసుకొని ఇల్లు వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దీనిపై రాజేష్ కుమార్ భార్య శ్రీమతి ఆర్. సూర్య (36) ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్లూరు సీబీసీఐడీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.'గత విషయాలు మరిచిపోదాం.. తిరిగి వచ్చేయండి' గత మూడున్నర సంవత్సరాలుగా భర్త,ుమారుడు, అత్తగారి ఆచూకీ తెలియకపోవడంతో భార్య సూర్యతో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కుటుంబంలో ఏవైనా అపార్థాలు, మనస్పర్థలు ఉన్నా వాటన్నింటినీ పెద్ద మనసుతో క్షమించి, గత విషయాలను పూర్తిగా మరచిపోయి మళ్లీ అందరం కలిసి సంతోషంగా జీవిద్దామని వారు కన్నీటితో విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని, తక్షణమే తిరిగి ఇంటికి రావాలని వారు వేడుకుంటున్నారు. సమాచారం కోసం ఫోన్ నంబర్లు: చిత్రంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఎక్కడైనా కనిపించినా లేదా వారి ఆచూకీకి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ప్రజలను కోరారు. క్రైం బ్రాంచ్ సీఐడీ అధికారులు: 98658 68988, 94981 05739, 0416-2263834 కుటుంబ సభ్యులు (భార్య సూర్య): 63749 27726 పెద్ద అక్క: 83309 43925 చిన్న అక్క: 96771 36687

# బండి ఆత్మకూరులో స్వచ్ఛ పథం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 27 :

బండి ఆత్మకూరులో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని చేపట్టారు. బండి ఆత్మకూరు బస్టాండులో ప్రధాన రహదారులు రోడ్డుకిరు పక్కల పరిశుభ్రత పనులను చేపట్టారు. రోడ్ల పక్కన ఉన్న చెత్తాచెదారాన్ని హరిత రాయబారుల తో ఎత్తించి వేసే పనులకు పూనుకున్నారు. పరిశుభ్రత పనులను ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పాటు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధియే కూటమి ప్రభుత్వ ధ్యేయం






**రెండేళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**కర్నూలు మహానాడులో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పిలుపు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన విజయాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్‌లో నిర్వహించిన 'మహానాడు' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తొలుత దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. కర్నూలు నగరవ్యాప్తంగా మొత్తం 12 ప్రాంతాలలో మహానాడు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వలసల నివారణే లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తు కార్యాచరణపై మహానాడులో విస్తృతంగా చర్చిస్తున్నట్లు తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు చూశారు. అప్పటికి, ఇప్పటికి అధికారులు ఒక్కరే అయినా.. నాయకుడు మారడంతోనే పాలనలో స్పష్టమైన మార్పు వచ్చింది. చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్‌షిప్ వల్లే దేశంలో వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి తరలివస్తున్నాయి." అని మంత్రి పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో వలసల నివారణకు పరిశ్రమల స్థాపనే మార్గమని, ఆ దిశగా గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. గతంలో ఓర్వకల్లులో జైరాజ్ స్టీల్ కంపెనీకి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తే, గత ప్రభుత్వం అనుమతులు ఆలస్యం చేసి ఇబ్బందులు పెట్టిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవతో జైరాజ్ స్టీల్ యాజమాన్యం మరో రూ. 6,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఇప్పటికే ఓర్వకల్లుకు అగస్త్య, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు వచ్చాయని.. కేంద్ర ప్రభుత్వం సెమీ కండక్టర్ రంగంలో 2.0 పాలసీ తీసుకొస్తే ఓర్వకల్లుకు మరో రూ. 23,000 కోట్ల పెట్టుబడులు రానున్నాయని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లతో కలిసి నిరంతరం శ్రమిస్తూ, కుదుర్చుకున్న ఎంఓయూలు త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును తట్టుకోలేక వైసీపీ సోషల్ మీడియా వేదికగా విష ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. లేనివి ఉన్నట్లు సృష్టించడం ఆ పార్టీ నైజమని, కర్నూలులో వైసీపీ అంతర్గత సంక్షోభం ఆ పార్టీ నేత లీక్డ్ ఆడియోతోనే బట్టబయలైందని ఎద్దేవా చేశారు. ఢిల్లీ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి ఎంతో గౌరవం ఉందని, టీడీపీ లీడర్‌గా చెప్పుకోవడానికి గర్వపడుతున్నానని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి. రానున్న నగరపాలక సంస్థ (కార్పొరేషన్) ఎన్నికల్లో అన్ని వార్డుల్లోనూ కూటమి జెండా ఎగిరేలా క్యాడర్ ఇప్పటి నుంచే కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో మంచి ఆదరణ ఉండి, ప్రజాసేవ చేసేవారికే కార్పొరేటర్ టికెట్లు ఇస్తామని, సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. నగరంలో ప్రస్తుతం రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. ఇటీవల కురిసిన భారీ గాలివాన వర్షానికి తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామన్నారు. కర్నూలు సి.క్యాంప్ ప్రభుత్వ క్వార్టర్స్ ప్రాంగణంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కాబోతుందని, దీనివల్ల నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నగరంలోని పలు క్లస్టర్లలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలకు మంత్రి హాజరై కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

# ఓ మనిషి పొగ వద్దు – ఆరోగ్యం ముద్దు

పల్లె వెలుగు :



పొగ ఆరోగ్యానికి సెగ ప్రాణం తీసే పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు క్షణిక కాలం సంతృప్తి వద్దు క్షేమంగా ఉండే జీవితమే ముద్దు.స్టైల్ కోసం నీవు వెలిగించే సిగరెట్టు నీ ఆయుషును తగ్గిస్తుంది. నీవు వదిలే పొగ ఇతరుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందినీ కుటుంబం పసిపిల్లల గుండెలను పిండేస్తుంది . టైంపాస్కు ఆరంభమై పొగతాగడం ప్రాణాంతకమైంది కాసులు పెట్టీ రోగాన్ని కొనుక్కోవద్దు పొగాకు సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణమైంది చేతులు మార్చి నీవు నములుతున్న గుట్కా నీనోటిని రోగాల పుట్టగా మార్చుతుంది. వైద్యం కొరకు చేసే ఖర్చులు పెరిగి ఆర్థిక భారం భరించలేక ఆత్మహత్యలు పెరిగి మానవ వనరులు తరిగి శ్రామిక మార్కెట్లో శ్రమ శక్తి కొరత రాజ్యమేలుతుంది. పొగ తాగడమంటె చావునొట్లే తల పెట్టడమే స్మోకింగ్ రాయుళ్లు కొవిడ్ బారిన పడి మృత్యువాత పడ్డారు. ఓ మానవా? పొగాకు మానుకోగుండె ఊపిర తిత్తుల బలం పెంచుకో యోగా ప్రాణా యామంతో రోగ నిరోధకను సాధించుకో పొగ వద్దు ఆరోగ్యమే ముద్దు పొగాకు వినియోగం వద్దు యువత విద్యార్థులు పొగాకు రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి. పొగాకు వాడకం తగ్గిద్ధాంపలు రకాల రోగాలకుకళ్లెం వేద్దాం పొగాకు వాడకం మీద ఖర్చు తగ్గిద్దాం దశాబ్ద కాలం పాటు జీవిత కాలాన్ని పెంచుదాం.ఆహారం కావాలి పొగాకు కాదు అనేది నినాదంకాకుండ జీవన విధానం కావాలి క్షణికమైన మత్తు కోసం జీవితాన్ని ఫణంగా పెట్టకుమృత్యు పాచికల ఆటలో నువ్వు బలిగాకు క్షణికానంధం కోసం ఆరోగ్యాన్ని క్షీణింప చేసుకోకు పొగను వదిలి కొత్త శ్వాసను అందుకో ఊపిరితిత్తుల బలం పెంచుకోపొగ వ్యసన సంకెళ్ళను తెంచుదాం. సిగరెట్ ను విరిచేసి గుట్కాను ఉమ్మేసి స్వచ్ఛమైన గాలిని గుండెల నిండా నింపుకో పొగాకు పంట తగ్గిద్దాం. ప్రకృతి పర్యావరణాన్ని రక్షిద్ధాం పొగాకు మానుదాం కుటుంబ సౌభాగ్యం ఆరోగ్యాన్ని సంపదను పెంచుదాం.ఆరోగ్యాన్ని పంచుదాం ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదం కాకుండా ప్రజల జీవన విధానం కావాలి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 2026వ సం"థీమ్ ఆకర్షణను బట్టబయలు చేయడం నికోటిన్ & పొగాకు వ్యసనాన్ని అద్దుకోవడమే లక్ష్యంగా పొగాకు రహిత సమాజ స్థాపనకు పౌర సమాజం ఉద్యమించాలి. ప్రజారోగ్య సంరక్షణకు పాటు పడాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఫ్రీలాన్స్ రైటర్ కాలమిస్ట్ సామాజిక ఆర్థిక రాజకీయ. విశ్లేషకులు.

1 కరీంనగర్ ( మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా )

# ప్రకృతి వ్యవసాయం తోనే భూసార రక్షణ

**- జిల్లా కలెక్టర్ -రాజ కుమారి గనియ**

దొర్నిపాడు మే 27 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండలం లోని గుండుపాపల గ్రామం లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియపాల్గొన్నారు ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం తోనే భూసార రక్షణఅన్నారు, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం అవలంభించుట వలన నేలలో తేమ శాతం పెరుగుతుందని, నేలకు లాభం చేకూర్చే సూక్ష్మ జీవులు వృద్ధి చెంది నేల ఆరోగ్యంగా మారుతుందని తెలిపారు. ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల వర్షాభావ పరిస్థితుల్లో కూడా ్రావీణా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన నేల ఆరోగ్యం తో పాటు వాటిని తినడం వలన మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు.అనంతరం రైతులకు ్రావీణా కిట్లని పంపిణీ చేశారు , పొలంలో అధికారులతో కలిసి ్రావీణా విత్తనాలను చల్లడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ్రావీణా కిట్లలో 30 రకాల విత్తనాలు15 కిలోలు ఉంటాయని ,వీటిలో అపరాలు,చిరుధాన్యాలు,తీగ జాతి ,నూనె గింజలు ఉంటాయని తెలిపారు.విత్తనాలను నీటి వసతి ఉన్న రైతులు నేరుగా విత్తుకోవచ్చని , నీటి వసతి లేని రైతులు పెల్లేటిజేషన్ చేసుకుని విత్తుకోవాలిరైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గుండు బాబాల సింగిల్ విండోఅధ్యక్షుడు గోపవరం కాశిరెడ్డి ,టిడిపి నాయకురాలు అపర్ణ ,రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు,కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సుధాకర్ రెడ్డి,ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్, దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ప్రమీల,మండల ఉద్యానవన అధికారి శ్రీ దస్తగిరి. ,తహసీల్దార్ సుభద్ర,ఎంపిడిఓ శ్రీమతి సావిత్రి , వెటర్నరీ డాక్టర్ డా.శ్రీనివాస్ రెడ్డి , గుండుపాపల ఉద్యాన సహాయకులు దస్తగిరమ్మ ,రైతు సాధికార సంస్థ మండల ఇంచార్జి సుబ్బారాయుడు రైతులు పాల్గొన్నారు.

# యువతకు క్రికెట్ కిట్టు అందజేత

మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళ కొండారెడ్డి యువత క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు.సామాజిక బాధ్యతతో స్పందించి ఈ కిట్ ను అందజేసిన శశికళ కొండారెడ్డి కు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.క్రీడలపై ఆసక్తి ఉన్న తమకి ఈ కిట్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.



# కేదార్‌నాథ్ యాత్రకు వెళ్తే ఇళ్లే గుల్ల చేశారు

**కర్నూలులో 13 తులాల బంగారం దోచేసిన అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్!**

**పోక్సో, హత్యాయత్నం కేసుల నిందితుడే ఈ చోరీల సూత్రధారి!**

**ఇద్దరు పాత నేరస్థులను రిమాండ్‌కు తరలించిన ఫోర్త్‌టౌన్ పోలీసులు.**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దేవుడి దర్శనానికి వెళ్లిన ఓ కుటుంబం ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువాలో ఉన్న 13 తులాల బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లిన అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టును కర్నూలు పోలీసులు రట్టు చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన ఇద్దరు ఘరానా దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...యాత్రకు వెళ్లగా... రూట్ మార్చిన దొంగలు!(కర్నూలు పట్టణం ఉద్యోగ నగర్‌లో నివాసముండే తెలుగు చిన్న రంగడు గత నెల 21న తన కుటుంబ సమేతంగా కేదార్నాథ్ యాత్రకు వెళ్లారు. ఇల్లా ఖాళీగా ఉండటాన్ని గమనించిన గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాలో భద్రపరుచుకున్న సుమారు 13 తులాల బంగారు నగలు, కొంత నగదును అపహరించుకుపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ (ఫోర్త్‌టౌన్) పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 96/2026 కింద కేసు నమోదైంది. మునగాలపాడు శివారులో దొరికిపోయారు! ఈ దొంగతనంపై నిఘా పెట్టిన పోలీసులు నిన్న మునగాలపాడు గ్రామ శివారులో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులు దొరికిపోయారు. వారిని విచారించగా.. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన అబ్దుల్ మతీన్, పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన దేవరశెట్టి శివకృష్ణలుగా తేలింది. ఉద్యోగ నగర్ చోరీ వీరే చేసినట్లు ఒప్పుకోవడంతో ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, వీరి నుంచి రికవరీ ప్రక్రియ ఇంకా సాగాల్సి ఉంది. లగ్జరీ లైఫ్ కోసం... 'పోక్సో' నిందితుడితో దోస్తీ ఈ ఇద్దరు నిందితుల వెనుక పెద్ద నేరచరిత్రే ఉంది. ప్రధాన నిందితుడు అబ్దుల్ మతీన్ గతంలో ఐఐటీ సంగారెడ్డిలో ట్రాన్స్‌పోర్ట్ సూపర్‌వైజర్‌గా పని చేసేవాడు. ఒక అమ్మాయి విషయంలో గొడవ పడి సదాశివపేటలో హత్యాయత్నం కేసు, ఆ తర్వాత ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టి 'పోక్సో' కేసులో బుక్కయ్యాడు. జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాక ఉద్యోగం ఊడింది. చెడు అలవాట్లకు బానిసయ్యాడు. జల్సాలు, విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి అప్పులపాలయ్యాడు. ఆ అప్పులు తీర్చడం కోసం, జైలులో పరిచయమైన మరో పాత నేరస్థుడు దేవరశెట్టి శివకృష్ణతో జతకట్టాడు. ఇద్దరూ కలిసి తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలుగా మారారు. అబ్దుల్ మతీన్‌పై మహబూబ్‌నగర్, జడ్చర్ల, హైదరాబాద్, సదాశివపేట స్టేషన్లలో 6కు పైగా కేసులు ఉండగా... శివకృష్ణపై జడ్చర్ల, మహబూబ్‌నగర్ పోలీస్ స్టేషన్లలో 3కు పైగా కేసులు ఉన్నాయి. చాకచక్యంగా పట్టుకున్న ప్రత్యేక బృందం. ఈ కేసులో నిందితుల ఆచూకీ కనిపెట్టి, వారిని అత్యంత చాకచక్యంగా పట్టుకోవడంలో ఫోర్త్‌టౌన్ ఎస్ఐ గోపినాథ్, పిసి సుబ్బారాయుడు, పిసి మురళిల ప్రత్యేక బృందం చురుకైన పాత్ర పోషించింది. సదరు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగు దొడ్డులు నిర్మించుకోవాలి -ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని, వాటినే క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు.. పంచలింగాల గ్రామంలో టీజీవి గ్రూప్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీ.ఎస్.ఆర్) నిధులు రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన వల్ల నీరు, గాలి కలుషితమై అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# బండి ఆత్మకూరు మండలంలో మహానాడు సంబరాలు










**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 27:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు బండి ఆత్మకూరు మండలంలో బుధవారం మహానాడు సంబరాలను నిర్వహించారు. మండలంలోని ఇరువురు క్లస్టర్లు భోజనం మల్లేశ్వర్ రెడ్డి, కంచర్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలను చేపట్టారు. బండి ఆత్మకూరులో ఉదయమే పార్టీ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్నపల్లి గ్రామంలో కీర్తిశేషులు మాజీ మంత్రి బుడ్డా వెంగల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బండి ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో ఉన్న నారాయణపురం,చిన్నదేవలాపురం భోజనం పెద్దదేవలాపురం, సంత జూటూరు, పరమటూరు, పెద్దదేవలాపురం, లింగాపురం,గాలి చెన్నయ్యపాలెం గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చారు. మరో క్లస్టర్ పరిధిలో ఉన్న కాకనూరు, ఏ కోడూరు బి కోడూరు ఈర్నపాడు, కడమల కాలువ వెంగళ్రెడ్డిపేట తదితర గ్రామాల నుండి కార్యకర్తలు మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చారు. మహానాడు కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలందరూ, ఒకరికి నొకరు కరచాలనాలు చేసుకుంటూ, ఆనందంతో ఆలింగనాలు చేసుకుంటూ సంతోష వాతావరణంలో గడిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ప్రత్యక్షంగా ప్రసారమైన కార్యక్రమాలను కార్యకర్తలు అందరూ వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పలువురు మంత్రుల ప్రసంగాలను కూడా కార్యకర్తలు వీక్షించారు. పార్టీ ద్వారా గుర్తింపు పొందిన కార్డులతో పాటు, పార్టీ కండువాలను కార్యకర్తలు మెడలో వేసుకొని పచ్చదనాన్ని తలపింప చేశారు. మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చిన కార్యకర్తలకు ఉదయం టిఫిన్ లతోపాటు మధ్యాహ్నం భోజన సౌకర్యాలు కూడా కల్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావవించి నప్పటినుండి మునుపెన్నడూ నిర్వహించని రీతిలో క్లస్టర్ల ఆధ్వర్యంలో తొలిసారి పార్టీ మహానాడు కార్యక్రమాలను నిర్వహించింది. కార్యక్రమానికి ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కార్యకర్తలు చర్చించుకున్నారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు గాను పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు న్యాయం జరిగిందని, పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలే పునాది అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్యకర్తలు బాగుపడాలన్న ఉద్దేశంతో వారి అభివృద్ధికి ఎమ్మెల్యే దోహదపడ్డారని కార్యకర్తలు సంబరపడ్డారు. గురువారం నాడు కూడా జరిగే మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరవుతారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎన్టీఆర్ అక్షరాలలో 20 చిత్రాలు –కారణ జన్మునికి చిత్రాంజలి





**నంద్యాల బ్యూరో మే 27 ( పల్లె వెలుగు ):**

నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఒక వినూత్నం గా ఎన్టీఆర్ 20 చిన్న బొమ్మలు వేశారు.కేవలం 8 అంగుళాల పొడవు,14 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్ట్ మీద ఎన్ టి ఆర్ పేరును వ్రాసి ఆ మూడు అక్షరాలలో ఎన్టీఆర్ చిత్రాలను వివిధ పాత్రల రూపాలతో వేశారు. ఈ చిత్రాలను మైక్రో పెన్ను తో, మైక్రో బ్రష్ లతో వాటర్ కలర్ పెయింటింగ్స్ ద్వారా వేశారు. ఈ చిత్రాన్ని 4 గంటల సమయం లో వేశారని అన్నారు . ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ని మన తెలుగు వారందరూ ఎన్టీఆర్ అని, అన్న అని ఆప్యాయంగా పిలుచుకొంటారు.ఎన్ అంటే నందమూరి టి అంటే తారక ఆర్ అంటే రామారావు. ఎన్టీఆర్ పేరు అంటే ఒక ప్రభంజనం, ఒక సంచలనం. అందుకే ఆ పేరు లోనే ఎన్టీఆర్ ని బాల్యం లో, సినీ పరిశ్రమలో యవ్వనంలో ఎలా వున్నారో చూపించాను. అలాగే సాంఘిక పాత్రలో కొన్ని, జానపద పాత్రలో కొన్ని, బ్రహ్మ నాయుడు గా, శ్రీకృష్ణ దేవరాయలు గా, అక్బర్ గా, పోతులూరి వీర బ్రహం గా, అలాగే పౌరణిక పాత్రలో శివునిగా, భీషుముడిగా , భీముడిగా, శ్రీకృష్ణుడిగా, రావణుడిగా, దుర్యో ధనుడిగా, కర్ణుడి గా, వెంకటేశ్వర స్వామిగా, వేసాను. రాజకీయలలో వున్నప్పుడు ఎలా వున్నారో చూపించాను.ఇలా ఎన్టీఆర్ 20 చిత్రాలను వివిధ రూపాలతో వేసాను.సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలలో నటించి ఆయా పాత్రలకు జీవం పోశారు. పౌరణిక పాత్రలలో ప్రపంచంలో ఏ నటుడు చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. అందుకే ఆయనను విశ్వ విఖ్యాత నట సార్వ భౌముడు అని అంటారు. అటు సినీ పరిశ్రమ లో, ఇటు రాజకీయలలో ప్రజల నుండి సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. ముఖ్యమంత్రి గా వున్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మంచి పాలన అందించారు.విశ్వం వున్నంతవరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ని మరచిపోరు.తెలుగు ప్రజల హృదయాలలో శాశ్వతంగా వుంటారు.ఎన్టీఆర్ మీద అభిమానం తో ఆయన జయంతులకు, వర్ధంతులకు ఆయన చిత్రాలను వినూత్న సైలి లో వేసి చిత్ర నివాళులు అర్పిస్తూ వుంటాను.

# మే 31న నంద్యాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి 'మహాసభ' -విజయవంతం చేద్దాం

**రాయలసీమ సాగునీటి సాధన సమితి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నీరు కేవలం రైతులకే కాదు.. సమస్త జీవకోటికి ప్రాణాధారం. అటువంటి నీటిని, మన నీటి హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది" అని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు కొమ్మా శ్రీహరి, 'జానోజాగో' నాయకులు మహబూబ్ బాషా పేర్కొన్నారు. సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 10వ వార్షికోత్సవం సందర్భంగా మే 31న నంద్యాల శివారులోని చాబోలు మెట్ట దగ్గర ఉన్న ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో 'మహాసభ' జరగనుంది. ఈ సభ విజయవంతానికై బుధవారం నంద్యాల పట్టణంలోని పలు వార్డులలో ముమ్మర ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతానికి సాగునీటి హక్కులున్నప్పటికీ, స్థిరీకరణ ప్రాజెక్టులు లేకపోవడం వల్లే ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న రాయలసీమలో, 22 లక్షల ఎకరాలకు సాగునీటి హక్కులు ఉన్నాయన్నారు. అయితే పాలకుల దశాబ్దాల నిర్లక్ష్యం వల్ల కేవలం ఎనిమిది లక్షల ఎకరాలకు మాత్రమే నీరందుతోందని, ఇది రాయలసీమ పట్ల ప్రభుత్వాల వివక్షకు అద్దం పడుతోందని విమర్శించారు. బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి.. ప్రజల భాగస్వామ్యంతో మన నీటి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. కేసికెనాల్ ఆయకట్టు స్థిరీకరణకు గుండ్రేవుల రిజర్వాయర్, సిద్ధేశ్వరం అలుగు నిర్మాణాలను తక్షణమే చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటువంటి భూసేకరణ అవసరం లేకుండా, కేవలం వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో సిద్ధేశ్వరం దగ్గర అలుగు నిర్మిస్తే రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయన్నారు. ఈ నెల 31న జరగనున్న మహాసభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ, ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేసేందుకు నంద్యాల పట్టణ ప్రజలు, మేధావులు, కార్మికులు, యువత పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# గత 44 ఏళ్లుగా నిరంతరాయంగా మహానాడుకు హాజరవుతున్నా -మంత్రి ఎన్ఎండి. ఫరూక్





**పార్టీ ఆవిర్భావం నుండి మహానాడుకు హాజరుకావడం మర్చిపోలేని అనుభూతి.**

**ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలి.**

**నంద్యాలలో పండుగలా మహానాడు 2026 వేడుకలు.**

**మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో 10 క్లస్టర్లలో ఘనంగా మహానాడు 2026 ఉత్సవాలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి మహానాడు 2026 వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఈ ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందస్తు ప్రణాళికలు, దిశా నిర్దేశం ప్రకారం... సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతిలో, క్లస్టర్ల వారీగా కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ ఈ మహానాడును ఒక సరికొత్త పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా నంద్యాల 2 వ క్లస్టర్ చాబోలు , 3 వ క్లస్టర్ ఎన్టీఆర్ షాదీ ఖానా, 6 వ క్లస్టర్ రైతు నగరం, 9 వ క్లస్టర్ నందమూరి నగర్ నందు మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంగా వెళ్లి పరిశీలించి అక్కడ జరుగుతున్న మహానాడు 2026 సభలలో పాల్గొనడం జరిగింది. 44 ఏళ్లుగా మహానాడుకు హాజరవుతున్నా : మంత్రి ఎన్ఎండి ఫరూక్. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఈరోజు ఇంతటి ఉన్నత స్థానంలో ఉందంటే దానికి కారణం లక్షలాది మంది కార్యకర్తల త్యాగాలు, వారి అకుంఠిత దీక్షే . ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను గుండెలకు హత్తుకున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలుగువారందరికీ మహానాడు అనేది కేవలం ఒక రాజకీయ వేదిక కాదు, అదొక పండుగ వాతావరణం అన్నారు . గత 44 ఏళ్లుగా ఈ పండుగలో భాగస్వామ్యం కావడం నా పూర్వజన్మ సుకృతం. నాడు ఎన్టీఆర్ గారి నాయకత్వం నుండి, నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వరకు పార్టీ ప్రయాణాన్ని అత్యంత దగ్గరగా చూడటం నా అదృష్టం అన్నారు . స్వర్గీయ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో పార్టీని స్థాపించారని . ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రస్తుత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదరికం లేని సమాజ స్థాపన కోసం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు . ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అండ – టీడీపీ : అబ్జర్వర్ నారాయణ స్వామి. మహానాడు ఉత్సవాల్లో పాల్గొన్న నంద్యాల నియోజకవర్గ అబ్జర్వర్ నారాయణ స్వామి మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన ప్రజా ఉద్యమం. నాటి సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు . ముఖ్యంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించడంతో పాటు, రాజకీయాల్లో వారికి సముచిత ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీనే" అని ఆయన స్పష్టం చేశారు. సైనికుల్లా కదులుతున్న టిడిపి శ్రేణులు : ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆనాటి ఎన్టీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోగా.. వైఎస్ఆర్సీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అన్నదే పూర్తిగా శూన్యమైందని మండిపడ్డారు. అలాంటి పరిస్థితులలో 2024 లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీతో గెలిపించారని అప్పటినుంచి ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు, మిద్దె ఉసేని, చాబోలు ఇలియాస్, కామిని మల్లికార్జున, మునియార్ ఖలీల్, గోవింద నాయుడు, వాకా శివశంకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నాగార్జున , షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), జేపీ, బ్యాంకు తిమ్మయ్య, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్లు ,బూతు, యూనిట్ ఇంచార్జి లు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







# ముగిసిన హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటే షన్ శిక్షణ కార్యక్రమం





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి మాన సిక ప్రశాంతత ఆరోగ్య పరిరక్షణ కోసం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన మూడు రోజుల ప్రత్యేకమెడి టేషన్ శిక్షణ కార్యక్రమం మూడో రోజు తో ముగిసింది. ఈ కార్యక్రమంలో పోలీ సు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయా మం ధ్యాన సాధన చేశారు. పోలీసు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించేందుకు యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని అధికరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తిక్కస్వామి, డీఐజీ కార్యా లయం సిబ్బంది పాల్గొన్నారు .

# మహానాడు వేదికగా లోకేష్ చారిత్రాత్మక ప్రకటన -మహిళలకు 33% ఎంపీ సీట్లు

**పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా అమలు చేస్తాం**

**మహిళా సాధికారతకు టీడీపీ కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనం**

**రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ హర్షం**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మహానాడు వేదికగా మంత్రి నారా లోకేష్ బాబు చేసిన ఈ బిగ్ అనౌన్స్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలో మహిళా రిజర్వేషన్ల బిల్లు పాసైనా, కాకపోయినా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మహిళలకు 33 శాతం ఎంపీ స్థానాలను కేటాయించేందుకు లోకేష్ బాబు సిద్ధమవడం ఆయన సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. "మహిళా సాధికారతకు, వారి రాజకీయ ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీ ఎంతగా కట్టుబడి ఉందో నారా లోకేష్ బాబు గారి ఈ ప్రకటన ద్వారా మరోసారి స్పష్టమైంది. నాటి ఎన్టీఆర్ కాలం నుండి నేటి చంద్రబాబు, లోకేష్ బాబుల వరకు మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలవడంలో టీడీపీ ఎప్పుడూ ముందే ఉంటుంది." కమ్మరి పార్వతమ్మ, చైర్‌పర్సన్ ( విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ) మహానాడు వేదికగా యువనేత చేసిన ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా లోకం ఎంతో హర్షిస్తోందని, రాబోయే రోజుల్లో మహిళలు రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ నిర్ణయం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఇదేదో తేడాగా ఉందే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 27 :**

2011లో జనగణన జరిగిన తర్వాత ప్రస్తుతం 2026 లో జనగణన జరుగుతూ ఉంది. దాదాపు 15 సంవత్సరాల తర్వాత జనగణన జరుగుతూ ఉంది. ప్రస్తుతం జన గణనకు సంబంధించి నిర్వహిస్తున్న పనిలో జనాభా చాలావరకు పెరగాల్సి ఉంది. కానీ చాలా వరకు జనాభా శాతం పెరగాల్సింది పోయి తగ్గుతూ ఉంది. ఇదేదో తేడాగా ఉంది. మీరు ఏం చేస్తున్నారంటూ ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో సందర్శించారు. అధికారులలో సమన్వయం లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి ఉందని ఆర్డిఓ అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవో గాయత్రి తాసిల్దార్ పద్మావతమ్మల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి తలెత్తుతూ ఉందని ఆర్డిఓ అన్నట్లుగా తెలుస్తోంది. జనగణన సర్వేలో మండల అధికారులు కలిసి పనిచేయడం లేదని, ఈ కారణంగానే జనగణనలో తేడాలు వస్తున్నాయని అన్నట్లుగా తెలుస్తోంది. ఎన్ని మోటర్లు నిర్వహిస్తున్న జన గణన కార్యక్రమంపై సూపర్వైజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తుందని ఆర్డిఓ అన్నట్లుగా తెలుస్తోంది. 2011 జనగణనతో పోలిస్తే, చాలా గ్రామాలలో జనాభా శాతం పడిపోయిందని, ఈ విషయంపై సమీక్షలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం పట్ల ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో 300 మందికి పైగా గతంలో పోలిస్తే జనాభా తగ్గారని, బండి ఆత్మకూరు గ్రామంలో 2011 జనగణనతో పోలిస్తే దాదాపు 800 కు పైగా జనాభా తగ్గడంలో కారణాలు ఏమిటో అధికారులు విశ్లేషించాలని అన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి తలెత్తుతూ ఉందని, ఇకనైనా మీ పద్ధతులు మార్చుకొని జనగణన విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయడంలో అందరూ కృషి చేయాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు అన్నంపురుషోత్తం, చంద్రమౌళి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ మండల సర్వే నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో ఒకవైపు జనగణన పై సమీక్ష నిర్వహిస్తూ ఉంటే, ఎంపీడీవో గాయత్రి తనకేమీ పట్టనట్లు చరవాణితో కాలక్షేపం చేస్తూ ఉండటం కోసమెరుపు.



# బక్రీద్ నేపథ్యం -నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద ముమ్మర పోలీసు తనిఖీలు

**గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా**


**జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన కర్నూలు త్రీటౌన్ పోలీసులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని కర్నూలు జిల్లా వ్యాప్తంగా ముందస్తు భద్రతా చర్యలు, నిఘాను పోలీసులు తీవ్రతరం చేశారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) ప్రత్యేక ఉత్తర్వుల మేరకు.. కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద శనివారం (ఈరోజు) ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని గోవులను, ఇతర నిషేధిత పశు వులను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు పోలీసులు ఈ నిఘాను ఏర్పాటు చేశారు. నంద్యాల చెక్‌పోస్ట్ మీదుగా ప్రయాణించే అన్ని రకాల ఫోర్ వీలర్ (నాలుగు చక్రాల) వాహనాలను, లారీలను, అనుమానాస్పద వాహనాలను త్రీటౌన్ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించి గోవులను అక్రమంగా రవాణా చేసినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. పండుగ వేళ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక సమగ్ర సవరణ






**ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బిఎల్ఏలను నియమించాలి.**

**ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ.**

**సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

స్వచ్ఛమైన, ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని సవరణ కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలను వివరించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రామునాయక్, ఈఆర్ఓలు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఎ.ప్రదీప్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కె.శ్రీనివాసులు, బిజెపి పార్టీ ప్రతినిధి కె.చంద్రశేఖర్, సిపిఐ పార్టీ ప్రతినిధి పుల్లా నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రియాజ్ బాషా, టిడిపి పార్టీ ప్రతినిధి పి. ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ సిపి పార్టీ ప్రతినిధి సాయిరామ్ రెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా నాణ్యతను మరింత మెరుగుపరచడమే ప్రధాన ఉద్దేశమన్నారు. గతంలో 2002 సంవత్సరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించగా, అనంతర కాలంలో నిరంతర ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల నిర్మూలన, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల బదిలీ, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన అర్హుల నమోదు వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ – 2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 5 నుండి 14 వరకు సన్నాహక కార్యక్రమాలు, సిబ్బందికి శిక్షణ, గణన ఫారాల ముద్రణ చేపడతామన్నారు. అనంతరం జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూలు) ఇంటింటికీ వెళ్లి పాక్షికంగా ముందే వివరాలు నింపబడిన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి సేకరిస్తారన్నారు. ఇదే సమయంలో పోలింగ్ కేంద్రాల సహేతుకీకరణ ప్రక్రియ కూడా కొనసాగుతుందని తెలిపారు. జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని, జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అనంతరం సెప్టెంబర్ 18 వరకు విచారణలు, దావాలు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కొనసాగి, అన్ని ప్రక్రియలు పూర్తైన తర్వాత సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఇంటికి వెళ్లే బిఎల్ఓలు ఓటర్లకు ముందుగా ముద్రితమైన ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని, వాటిలో పేరు, ఎపిక్ నంబర్, చిరునామా, పోలింగ్ స్టేషన్ వివరాలు ఇప్పటికే ముద్రించి ఉంటాయని తెలిపారు. ఓటర్లు వాటిని పరిశీలించి అవసరమైన సవరణలు చేసి తిరిగి సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా జాబితాలో పొందుపరచబడకపోవచ్చని స్పష్టం చేశారు. ఇల్లు తాళం వేసి ఉన్న సందర్భాల్లో బిఎల్ఓలు కనీసం మూడు సార్లు సందర్శించి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని చెప్పారు. కొత్తగా ఓటరు హక్కు పొందే వారు ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా బదిలీల కోసం ఫారం–8, అభ్యంతరాలు లేదా తొలగింపుల కోసం ఫారం–7 వినియోగించవచ్చని వివరించారు. 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ముందుగానే దరఖాస్తు చేసుకుంటే, 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కు ఆటోమేటిక్‌గా లభించే విధానం అమల్లో ఉందన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ప్రస్తుత స్థితిపై మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, జిల్లాలో ఇప్పటివరకు సుమారు 69 శాతం మేర ఈ ప్రక్రియ పూర్తయిందన్నారు. బిఎల్ఓ యాప్‌లోని ఫీచర్ ద్వారా పాత ఓటరు వివరాలను ప్రస్తుత వివరాలతో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. సెన్సస్ విధుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్ నమోదు పూర్తిగా ఐచ్ఛికమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆధార్ కేవలం గుర్తింపు రుజువుగా మాత్రమే పరిగణించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ ఆధారంగా పుట్టిన తేదీ, చిరునామా లేదా పౌరసత్వాన్ని నిర్ధారించలేమన్నారు. అయితే ఎన్నికల చట్టాల ప్రకారం గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ వినియోగించవచ్చని తెలిపారు. అలాగే ఫారంలో తండ్రి, తల్లి లేదా జీవిత భాగస్వామి పేరు, అందుబాటులో ఉంటే వారి ఎపిక్ నంబర్లు, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఫారం సమర్పించిన తర్వాత బిఎల్ఓ సంతకం చేసిన ప్రతిని ఓటరుకు రశీదుగా అందజేస్తారని వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం కావాలంటే రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కలెక్టర్ సూచించారు. బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తే మరింత ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించవచ్చని పేర్కొన్నారు.

# మహానందిలో ఘనంగా మహానాడు ప్రారంభం



**భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**





**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలోని కమ్మ సత్రంలో వర్చువల్ మహానాడు కార్యక్రమం ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే మహానాడు వేడుకలో నేడు, రేపు సభ జరగనుంది. బుధవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య,మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ముందుగా నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. వర్చువల్ గా సీఎం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల కోసం కాదని భావితరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పిన మాటలు కార్యకర్తలను ఉత్సాహపరిచాయి. పార్టీ మౌళిక సిద్ధాంతాలు, ఆరు సూత్రాల ఆవిష్కరణ, నియమావళి సవరణపై చర్చించారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ మహానాడు కార్యక్రమంలో నంద్యాల కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం రాముడు గౌడ్, ఉల్లి మధు,గంగవరపు శశికళ కొండారెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, పాశం శ్రీనివాసులు, దస్తగిరి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలంగా ముందుకెళ్తుంది

**తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డెమాన్ గోపాల్.**





**ఆదోని ( పల్లె వెలుగు ) :**

కర్నూల్ మహానాడు లో దేశంలో గత ఏడాది వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వచ్చాయని బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్ వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ నినాదంతో సక్సెస్ అయ్యామన్నారు. బుధవారం జిల్లలో క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో గోపాల్ మాట్లాడుతూ.. 20, 25 ఏళ్ల లోపు యువతకు పబ్లిక్ పాలసీ, రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళా బిల్లు చట్టం అమలులోకి రావడం ఖాయమన్నారు. పార్టీలోకి పెద్ద ఎత్తున మహిళా శ్రేణులను తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తోందని గోపాల్ తెలిపారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

**మాధవరం హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





**ఆదోని (పల్లె వెలుగు ) :**

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని హౌసింగ్ లే ఔట్ ను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ, అక్కడే ఉన్న లబ్ధిదారులు సుగుణ, ఈరన్న, జమ్మయ్య లతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను ఆరా తీశారు.కరెంట్, నీటి సౌకర్యం ఉన్నాయని రోడ్డు సమస్య ఉందని రోడ్డు వేయించాలని లబ్దిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. హౌసింగ్ లే ఔట్ లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు. లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. అవసరమైన చోట రుణాలు ఇప్పించాలని, దశలవారీగా పర్యవేక్షిస్తూ ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభస్వామి ఆలయంలో బంగారం మాయం

**78 గ్రాముల బంగారు కడ్డీలు, నాణేలు మిస్సింగ్: డీజీపీ**

**న్యూఢిల్లీ, మే 27 : పల్లె వెలుగు**

కేరళలోని తిరువనంతపురంలోగల శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం చోరీ, భద్రతా లోపాలకు సంబంధించిన ఆరోపణలను హోం శాఖకు సమర్పించిన నివేదికలో డీజీపీ చంద్రశేఖర్ వెల్లడించారు. భక్తులు సమర్పించిన కానుకల్లో 78 గ్రాము ల బంగారు కడ్డీలు, నాణేలు కనిపించడం లేదని నివేదికలో పేర్కొన్నట్లు మనోరమ న్యూస్ తెలియచేసింది. మరమ్మతుల కోసం తొలగించిన గర్భగుడిలోని వైరా నామం గత ఆరు నెలలుగా తిరిగి ప్రతిష్టించలేదని తెలుస్తున్నది. ఆలయం వెలుపల భద్రపరిచిన విలువైన బంగారం, వెండి వస్తువులను అన్నింటినీ ఒక కేంద్రీకృత స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని కూడా డీజీపీ నివేదిక సిఫార్సు చేసింది.

# గడివేముల,మంచాలకట్ట గ్రామాలలో మహానాడు కార్యక్రమాలు





**ముఖ్య అతిథిగా హాజరైన గౌరు వెంకట్ రెడ్డి.**

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం, మరియు మంచాలకట్ట గ్రామంలో రెండు రోజుల మహానాడు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున నిర్వహించిన కార్యక్రమానికి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు మహానాడు సంబరాలను నిర్వహించారు. మండలంలోని ఇరువురు క్లస్టర్లు మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల సుభద్రమ్మ, పోగుల జయప్రకాశ్ రెడ్డి , సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి వారిఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలను చేపట్టారు. ఉదయమే పార్టీ జాతీయ పతాకావిష్కరణ చేశారు, అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లస్టర్“7“ పరిధిలో ఉన్న మంచాలకట్ట ,గని ,ఆళ్లగడ్డ ,పెసర వాయి , పై బోగుల, తిరుపాడు కొరతమద్ది, దుర్వేసి ,ఎల్కే తండా , ఉండుట్ల కే బొల్లవరం, గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చారు. మరో క్లస్టర్“8“బుజనూరు ,గడివేముల, బిలకల గూడూర్, కొర్రపోలురు ,గడిగరేవుల ,చిందుకూరు, గ్రంధివేముల, పరిధిలో ఉన్న గ్రామాల నుండి కార్యకర్తలు మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చారు. మహానాడు కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలందరూ, ఒకరికి నొకరు కరచాలనాలు చేసుకుంటూ, సమావేశ ప్రాంగణం పసుపుమయంతో నిండిపోయిన నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు అభిమానుల ఆనందంతో ఆలింగనాలు చేసుకుంటూ సంతోష వాతావరణంలో గడిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ప్రత్యక్షంగా ప్రసారమైన కార్యక్రమాలను కార్యకర్తలు అందరూ వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పలువురు మంత్రుల ప్రసంగాలను కూడా కార్యకర్తలు వీక్షించారు. పార్టీ ద్వారా గుర్తింపు పొందిన కార్డులతో పాటు, పార్టీ కండువాలను కార్యకర్తలు మెడలో వేసుకొని పచ్చదనాన్ని తలపింప చేశారు. మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చిన కార్యకర్తలకు గ్రామాల నుండి వారికి ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా సభా ప్రాణానికి చేరుకున్నారు ఉదయం టిఫిన్ లతోపాటు మధ్యాహ్నం భోజన సౌకర్యాలు కూడా కల్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావవించి నప్పటినుండి మునుపెన్నడూ నిర్వహించని రీతిలో క్లస్టర్ల ఆధ్వర్యంలో తొలిసారి పార్టీ మహానాడు కార్యక్రమాలను నిర్వహించింది. కార్యక్రమానికి ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు టిడిపి



ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది, ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు గారి ప్రవేశపెట్టిన ఈ తెలుగుదేశం పార్టీకి నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎల్లవేళల ఆయన అడుగుజాడల్లో నడుచుకునే పద్ధతులను గురించి కొన్ని విషయాలు తెలిపారు, అదే రీతిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ,రాష్ట్ర పరిశ్రమలు ,విద్య, వైద్య,అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,పాణ్యం నియోజకవర్గం శ్రీమతి గౌరు చరితరెడ్డి, ఆధ్వర్యంలో మండలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కార్యకర్తలకు తెలిపారు ,ఈ మహానాడు కార్యక్రమానికి వచ్చిన ఇంతటి అభిమానం ఉన్న మరపురాని వ్యక్తి ప్రజల గుండెల్లో ఉన్న మన అన్న ఎన్టీఆర్ రామారావు గారికి మరొక్కసారి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ కార్యకర్తలను ఉత్తేజచపరిచారు.ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు గాను పెద్ద ఎత్తున నిధులు కేటాయించరనీ తెలుగుదేశం నాయకత్వంలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగిందని, పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలే పునాది అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్యకర్తలు బాగుపడాలన్న ఉద్దేశంతో వారి అభివృద్ధికి ఎమ్మెల్యే దోహదపడ్డారని కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. గురువారం నాడు కూడా జరిగే మహానాడు కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ బూతు ఇన్చార్జిలు కన్వీనర్లు , కార్యకర్తలు ఆయా గ్రామాల నాయకులు పొదుపు సంఘాల మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు





**అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం.**

**ఆదోని శివారులో చెక్ పోస్టులను తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**ఆదోని పల్లె వెలుగు ) :**

రేపు జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం ఆదోని పట్టణ శివారులో ఉన్న ఆలుదీరు రోడ్డు ఉన్న చెక్ పోస్టును, శిరుగుప్ప జంక్షన్ ప్రధాన చెక్ పోస్టులను కర్నూలు ఎస్పీ పరిశీలించారు. ఆదోని పట్టణంలో బందోబస్తు విధుల ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మీడియా తో మాట్లాడారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక స్పెషల్ పార్టీ పోలీసులు, ఏఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ బెటాలియన్ బలగాలతో అదనపు పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు, గూడూరు, పత్తికొండ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.గోవుల అక్రమ రవాణా నివారణకు తదితర ప్రాంతాల్లో ప్రధాన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కర్నూలు పట్టణ శివారులో 8 చెక్ పోస్టులు, ఆదోని పట్టణ శివారులో 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు నిరంతర తనిఖీలు చేపడుతున్నారన్నారు. గోవుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యల



పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఇన్‌చార్జ్ డీఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, ఆదోని పట్టణ సీఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

ఆదోని ( పల్లె వెలుగు ) :

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద అవసరమైన ఏర్పాట్లు, మరమ్మతులు, నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఆదోని పట్టణంలోని నూతన బైపాస్ రోడ్ పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే, రవాణా, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రజల ప్రాణ రక్షణ ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆదోని వై జంక్షన్ నుండి ఆలూరు బైపాస్ వరకు సుమారు 7.5 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మాణం చేపట్టినప్పటికీ, ఇంకా కొన్ని కీలకమైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ పనులు, వర్షపు నీటి పారుదల కోసం సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ తీగల మార్పిడి, రోడ్డు భద్రత సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, సైడ్ సిగ్నల్స్, స్పీడ్ వార్నింగ్ బోర్డులు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో తక్షణమే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన పనులను వేగవంతం చేయడానికి రెవెన్యూ, నేషనల్ హైవే, రవాణా మరియు పోలీసు శాఖలతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ నిర్దేశించిన గడువు లోపు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు సూచించిన అభివృద్ధి, రోడ్డు భద్రత పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులు కలిసి ఆదోని బైపాస్, ఆరెకల్, బనవాసి, చిలకలడోన, మంత్రాలయం మార్గంలోని ప్రమాదకర బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రహదారి పరిస్థితులు, ట్రాఫిక్ ప్రవాహం, హెచ్చరిక సూచికల అవసరం, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను సమీక్షించి, తక్షణ భద్రతా చర్యలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా రహదారుల అభివృద్ధితో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థసారథి



మాట్లాడుతూ ఆదోని వై జంక్షన్ వద్ద నిర్మించిన నూతన బైపాస్ రహదారిలో ప్రజల భద్రత, వాహనదారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక మౌలిక సదుపాయాలు అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై నీరు నిల్వ కాకుండా ఉండేందుకు సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా తగినంత వీధి దీపాల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. రహదారి నిర్మాణానికి సంబంధించిన కొన్ని చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. దీర్ఘకాలం విరామం లేకుండా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని, డ్రైవింగ్ సమయంలో నిద్రమత్తు అనిపిస్తే వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటూనే ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, ఆదోని (ఇంచార్జ్) సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆదోని డి.ఎస్.పి (ఇంచార్జ్) భార్గవి, రవాణా శాఖ అధికారి భరత్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, దీప్తి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదర భావంతో పండుగలు జరుపుకోవాలి



కర్నూలు జిల్లా ఎస్పీ ప్రాంత పార్టీల ఐపీఎస్.

ఆదోని ( పల్లె వెలుగు ) :

బక్రీదు పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా గట్టి చర్యలు చేపట్టాలి.కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. నోడల్ అధికారిగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ నియామకం (ఫోన్ నెం: 9121101003 ) ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన ఎస్పీ.బక్రీద్ పండుగ బందోబస్తు పై ఆదోని పోలీసు అధికారులతో సమీక్ష రేపు జరగనున్న బక్రీదు పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ జిల్లా ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించేందుకు శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా 9121101003 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆదోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో



పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బందోబస్తు విధుల పై ఆదోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, మసీదులు మరియు ప్రార్థనా స్థలాల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, సామాజిక మాధ్యమాల్లో వదంతుల నియంత్రణ వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలందరూ పరస్పర సహకారంతో, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని, ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు.పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు కట్టుదిట్టమైన నిఘా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై సైబర్ వింగ్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇన్‌చార్జ్ డీఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆదోని పట్టణ సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మాతా రమా బాయి అంబేద్కర్ విగ్రహాన్ని ఆదోనిలో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వాన్ని యంహెచ్ పియస్ తరపున డిమాండ్ చేస్తున్నాము






ఆదోని (పల్లె వెలుగు ) :

ఎవరిని తలుచుకుంటే నా కళ్ళు తడి అవుతాయి అంటే ఒకటి మరణించిన మా అమ్మ రెండు తన భర్త చదువు ఈ దేశంలో వేల సంవత్సరాలుగా అవమానాలకు దాడులకు గురవుతూ నిత్యం పీడింపబడుతున్న దళిత జాతి కష్టాలు తొలగించటానికి, సామాన్య ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి తన భర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉన్నత చదువులు చదవడం చాలా ముఖ్యం అని నిర్ణయించుకునితన బిడ్డలు ఆకలి అనారోగ్యంతో చనిపోతున్నా కూడా తన భర్త చదువు కోసం వెనుకాడని మహా త్యాగమయి మాతా రమా బాయి అంబేద్కర్. మాతా రమా బాయి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ తల్లికి ఇవే మా నివాళు లు.రాబోయే తరాలకు మాతా రమా భాయి అంబేద్కర్ త్యాగాలను గుర్తు చేసుకునేందుకు వీలుగా మాతా రమా బాయి అంబేద్కర్ విగ్రహం ఆదోనిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.జోహార్ మాతా రమా బాయి అంబేద్కర్ జోహార్ జోహార్ .

# ట్రాఫిక్ సీఐ బదిలీ వేటు

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.



నంద్యాల ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న చాన్ భాషాపై బదిలీ వేటు పడింది. ఆయనను బదిలీ చేస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రాఫిక్ నియంత్రణ, పరిపాలనా అంశాల నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నట్లు సమాచారం. చాన్ భాషా స్థానంలో నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ కృష్ణయ్యను ఇన్‌చార్జి ట్రాఫిక్ సీఐగా నియమించారు. కొత్త బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రహదారి భద్రత, వాహనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంగా ఉన్న నంద్యాలలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ విభాగంలో జరిగిన ఈ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

# డిజిటల్ మహానాడు వేడుక ప్రారంభం



నందవరం పల్లె వెలుగు మే 27





ఎమ్మెల్యే రాష్ట్ర బివి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో నాగలదిన్నె గ్రామంలో డిజిటల్ మహానాడు కార్యక్రమం మొదటి రోజు ఘనంగా ప్రారభించారు. నందవరం మండలం టీడీపీ అధ్యక్షుడు ఖాసీంవలి, క్లస్టర్ - ఇంచార్జ్ కురువ వీరేష్, కో - ఇంచార్జ్ సుధీర్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్, బివి మోహన్ రెడ్డి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇక తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని క్లస్టర్ పరిధిలో గల టీడీపీ శ్రేణులు డిజిటల్ స్క్రీన్ ల ద్వారా వీక్షించడం జరిగింది. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పవతి, సోమల గూడూర్ వెంకట రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, డబ్బా ఈరన్న, సామెల్, బడే సాబ్ వలి, వీరేష్ వివిధ గ్రామాల నుండి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి రథసారథులు





**ఆదోనిలో ఘనంగా మహానాడు ప్రారంభం.**

**భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఈరోజు ఆదోని నియోజకవర్గం 10 క్లస్టర్లలో వర్చువల్ మహానాడు కార్యక్రమం ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే మహానాడు వేడుకలో నేడు, రేపు సభ జరగనుంది.బుధవారం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ కొంకా మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.
ముందుగా నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. వర్చువల్ గా సీఎం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల కోసం కాదని భావితరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పిన మాటలు కార్యకర్తలను ఉత్సాహపరిచాయి. పార్టీ మౌళిక సిద్ధాంతాలు, ఆరు సూత్రాల ఆవిష్కరణ, నియమావళి సవరణపై చర్చించారు.కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు.



అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, భూపాల్ చౌదరి, రంగస్వామి నాయుడు, సిద్ధార్థ నాయుడు ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనగణన, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలి



**లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలైన జనగణన మరియు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్‌డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన పురోగతి 89.95 శాతానికి చేరుకున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అధికారులు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.




2011 జనాభాతో పోల్చితే తక్కువ నమోదు ఉన్న గ్రామాలు, లాక్‌డ్ హౌసులు, ఖాళీ ఇళ్లు, సంస్థల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం సెలవు దినమైనప్పటికీ పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి హెచ్‌ఎల్‌పీ క్లోజర్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో జిల్లాకు ప్రస్తుతం 68 శాతం పురోగతి నమోదైందని, గురువారం సాయంత్రంలోగా 71 శాతం దాటేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీఎల్‌ఓ యాప్‌పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఫీల్డ్‌లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జనగణనలో 92 శాతం, ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో 71 శాతం పురోగతి సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అధికారులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పగల స్థాయిలో అంశాలపై పూర్తి అవగాహన మరియు పట్టు సాధించాలని సూచించారు.

# ఘనంగా మహానాడు –ఆళ్లగడ్డలో పది చోట్ల మహానాడు

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 27 : పల్లె వెలుగు**





ఆళ్లగడ్డలోని ఆరు మండలాలలో పది చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణ మండపం హాల్ లో మహానాడు మీచువల్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జగద్విఖ్యాత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ లో మహానాడు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు తెలియజేసిన వివిధ అంశాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో పాటు ఆళ్లగడ్డ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. అనంతరం ఏమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో 10 చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. మహానాడు కార్యక్రమాలకు వివిధ మండలాలలో కార్యకర్తలు నాయకులు, మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భూమా కుటుంబ అభిమానుల మధ్యలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తున్న సంక్షేమ పథకాల అన్ని ప్రజలందరికీ అందుతున్నాయని అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలుగా చేయడం ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ మహానాడు కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి, పడకండ్ల సుధాకర్ రెడ్డి, జాఫర్ రెడ్డి, బీరువాల భాస్కర్ , శ్రీనివాసరెడ్డి నరసయ్య,నాగాంజనేయులు, సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్ పాలనలో బీసీల ఊచకోత –మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

**మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర కీలక ప్రసంగం**

**జగన్ పాలనలో బీసీల ఊచకోత జరిగిందని తీవ్ర ఆరోపణ**

**గత ఐదేళ్లలో ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెట్టారని విమర్శ**

**మే 27 : పల్లె వెలుగు**



టీడీపీ అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టం తెచ్చామని వెల్లడి. యువగళం హామీని లోకేష్ నిలబెట్టుకున్నారని కొనియాడిన మంత్రి. టీడీపీ మహానాడు వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బీసీల ఊచకోత జరిగిందని ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన వారిపై కేసులు, నిలదీసిన వారిపై దాడులతో కుట్రపూరిత రాజకీయాలు చేశారని ధ్వజమెత్తారు. తోట చంద్రయ్య అనే టీడీపీ కార్యకర్తను నడిరోడ్డుపై కిరాతకంగా హత్య చేశారని, అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి నిప్పంటించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని రవీంద్ర స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. బడుగు వర్గాల కోసం 90 శాతం సబ్సిడీతో 'ఆదరణ' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందించామని తెలిపారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, టీడీపీ అధికారంలోకి రాగానే నారా లోకేష్ బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చి మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. మహానాడు కేవలం రాజకీయ వేదిక కాదని, తెలుగు జాతి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ప్రణాళిక అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. టీడీపీకి, పేదలకు ఉన్నది పేగుబంధం: మహానాడులో కాలవ శ్రీనివాసులు. తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని, తల్లికి, బిడ్డకు ఉండే పేగుబంధం కంటే పేదలకు, టీడీపీకి మధ్య ఉన్న బంధం బలమైనదని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మహానాడు-2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ప్రసంగించారు. టీడీపీ ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని, 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. పింఛన్ల పెంపుపై మాట్లాడుతూ, రూ.4 వేలుగా ఉన్న పింఛన్‌ను ఏకంగా రూ.15 వేలకు పెంచి, ఒకప్పుడు కుటుంబానికి భారంగా భావించిన వారిని నేడు అదే కుటుంబానికి భరోసాగా మార్చామని చెప్పారు. పింఛన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కేవలం పింఛన్లే కాకుండా, గృహ నిర్మాణంలో కూడా రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 13 డీఎస్సీల ద్వారా 1.90 లక్షల ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. పేదలకు విద్యను దూరం చేసిన దుర్మార్గులకు ఇప్పుడు విద్య గురించి మాట్లాడే అర్హతే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వం మరో 15 సంవత్సరాలు అవసరమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశీయ విమాన సర్వీసుల్లో కోత.. ఏఐ, ఏఐ ఎక్స్‌ప్రెస్, ఇండిగో ప్రకటన

**న్యూఢిల్లీ, మే 27 :**




పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఏర్పడిన ఇంధన ధరల సెగ మన దేశ వైమానిక రంగానికి కూడా సోకింది. ఇటీవల విమాన ఇంధన ధరలు పెరిగిపోవడంతో వస్తున్న నష్టాలు, తక్కువ డిమాండ్ తదితర కారణాలతో దేశీయ మార్గాల్లోని విమాన సర్వీసుల్లో తాత్కాలికంగా కోత విధించాలని ఎయిర్ ఇండియా, ఏఐ ఎక్స్‌ప్రెస్, ఇండిగో నిర్ణయించాయి. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఏర్పడిన ఇంధన ధరల సెగ మన దేశ వైమానిక రంగానికి కూడా సోకింది. ఇటీవల విమాన ఇంధన ధరలు పెరిగిపోవడంతో వస్తున్న నష్టాలు, తక్కువ డిమాండ్ తదితర కారణాలతో దేశీయ మార్గాల్లోని విమాన సర్వీసుల్లో తాత్కాలికంగా కోత విధించాలని ఎయిర్ ఇండియా, ఏఐ ఎక్స్‌ప్రెస్, ఇండిగో నిర్ణయించాయి. రానున్న నెలల్లో ఈ విమానయాన సంస్థలు 10 నుంచి 22 శాతం దేశీయ రూట్లలోని విమానాలను తగ్గించనున్నాయి. ఎయిరిండియా జూన్, జూలై నెలల్లో 20-22 శాతం, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ జూన్‌లో 10 శాతం, ఇండిగో సెప్టెంబర్ త్రైమాసానికి 12-15 శాతం దేశీయ విమాన సర్వీసుల్లో కోత విధించనున్నాయి.

## ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా బ్రాహ్మణులు టీడీపీకే అండగా నిలవాలి -'మహానాడు'లో బుచ్చి రాంప్రసాద్




టీడీపీ మహానాడులో బుచ్చి రాంప్రసాద్ ప్రసంగం. గత వైసీపీ పాలనలో బ్రాహ్మణులు, పూజారులపై దాడులు పెరిగాయని ఆరోపణ. చంద్రబాబు పాలనలోనే బ్రాహ్మణ కార్పొరేషన్, సంక్షేమ పథకాలు అమలయ్యాయి. పూజారుల జీతాలు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చామని వెల్లడి. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎన్నిసార్లు జరిగినా బ్రాహ్మణ సమాజం అంతా తెలుగుదేశం పార్టీకే అండగా నిలవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను వివరిస్తూ, చంద్రబాబు నాయకత్వంలోనే బ్రాహ్మణులకు గౌరవం, సంక్షేమం అందుతున్నాయని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులపై, హిందూ దేవాలయాలపై మునుపెన్నడూ లేనంతగా దాడులు జరిగాయని బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తే, జగన్మోహన్ రెడ్డి అరాచక వికేంద్రీకరణ చేశారని విమర్శించారు. కాకినాడలో పూజారిపై వైసీపీ కార్పొరేటర్ దాడి, భీమవరంలో పూజారి జంధ్యాన్ని లాగి కొట్టడం, బిట్రగుంటలో పూజారిని చావబాదడం వంటి ఘటనలను ఆయన గుర్తుచేశారు. రామతీర్థం, అంతర్వేది ఘటనల సమయంలో నాటి ప్రభుత్వం వ్యవహరించిన తీరును, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం, తలనీలాల స్మగ్లింగ్ వంటి అపచారాలను ఆయన ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో బ్రాహ్మణులు సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబు 2014-19 మధ్య కాలంలోనే 'బ్రాహ్మణ కార్పొరేషన్', 'కోపరేటివ్ సొసైటీ'లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకుని, వాటిని లోకేష్ తన మేనిఫెస్టోలో చేర్చి ఇప్పుడు అమలు చేస్తున్నారని వివరించారు. బ్రాహ్మణ కోపరేటివ్ సొసైటీకి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని, ఆయన చొరవతో సొసైటీ డిపాజిట్లు రెండేళ్లలో రూ. 32 కోట్ల నుంచి రూ. 64 కోట్లకు పెరిగాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. వేదం చదివే విద్యార్థులకు 'యువగళం' కింద నెలకు రూ. 3,000 స్టైఫండ్ ఇస్తున్నామని, ఆలయాల్లో ఆగమశాస్త్రం ప్రకారం పూజలు జరిగేలా జీవో తెచ్చామని అన్నారు. తిరుపతితో సహా అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. రూ. 50 వేల లోపు ఆదాయం ఉన్న చిన్న దేవాలయాల్లో పూజారుల వేతనాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని, ధూపదీప నైవేద్యాల ఖర్చును రూ. 15 వేలకు పెంచామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 70 చోట్ల అపర కర్మల నిర్వహణకు వసతులు నిర్మించామని, ఎండోమెంట్ పరిధిలోని పూజారులకు ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని బుచ్చి రాంప్రసాద్ పేర్కొన్నారు.

## మహానాడు అనేది కేవలం ఒక సామాన్య సభ కాదు -బైరెడ్డి శబరి

**పసుపు సైన్యం గర్జన మహానాడు అన్న శబరి**

**టీడీపీ కార్యకర్తల ఇంట్లో యోధులు పుడతారని వ్యాఖ్య**

**వైసీపీ విధ్వంసకర పాలనతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్న శబరి**

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కేవలం ఒక సామాన్య సభ కాదని, అది పసుపు సైన్యం గర్జన అని టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి అభివర్ణించారు. మహానాడు వేదికగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, కార్యకర్తలపై ప్రశంసల జల్లు కురిపిస్తూ సభలో సరికొత్త ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. "ప్రతి ఇంట్లో పిల్లలు పుడతారు.. కానీ తెలుగుదేశం కార్యకర్తల ఇంట్లో మాత్రం యోధులు పుడతారు" అంటూ ఆమె వ్యాఖ్యానించారు. తామంతా పార్టీ కోసం, తమ అధినేత చంద్రబాబు కోసం, పార్టీ ఆశయాల కోసమే అంకితభావంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ మహానాడు రాబోయే రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే ఒక మహా సంకల్ప సభ అని బైరెడ్డి శబరి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సంక్షేమాన్ని చేరవేస్తూ, సువర్ణ పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదమైతే... హత్యలు, అవినీతి, దోపిడీ అనేది వైసీపీ నినాదమని ఎద్దేవా చేశారు.



# మహానాడు 2026 కార్యక్రమాలు

### నిర్వహించిన క్లస్టర్లు

క్లస్టర్ 001 నందవరం హెడ్‌క్వార్టర్స్
క్లస్టర్ 002 : నాగలదిన్నె గ్రామం, నందవరం మండలం
క్లస్టర్ 003 : కాలేజ్, ఎమ్మిగనూరు మండలం
క్లస్టర్ 004 : నలందా కాలేజ్, ఎమ్మిగనూరు మండలం
క్లస్టర్ 005 : కుర్నీ కళ్యాణ మండపం, ఎమ్మిగనూరు మండలం
క్లస్టర్ 006 : హెచ్. కైరవాడి గ్రామం, గోనెగండ్ల మండలం
క్లస్టర్ 007 : గోనెగండ్ల హెడ్‌క్వార్టర్స్
క్లస్టర్ 008 : పిల్లిగుండ్ల గ్రామం, గోనెగండ్ల మండలం
క్లస్టర్ 009 : కుర్నీ కళ్యాణ మండపం, ఎమ్మిగనూరు పట్టణం
క్లస్టర్ 010 ఉర్దూ ఘర్, గంజహళ్లి రోడ్, ఎమ్మిగనూరు పట్టణం
క్లస్టర్ 011 ఉప్పర కళ్యాణ మండపం, ఎమ్మిగనూరు పట్టణం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 27**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఘన విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా 11 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు కార్యక్రమాలు నిర్వహించబడినాయి.ప్రతి క్లస్టర్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ, "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" గీతాలాపన, స్వర్గీయ నందమూరి తారక రామారావు కి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం౹ శీశీఎ వీవవ్అఅస్త్ర ౹ాఆజవ ౹వశ్రీవఘ్షర్ ద్వారా డిజిటల్ పద్ధతిలో నిర్వహించిన మహానాడులో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 4,000 మందికి పైగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయగా, నారా లోకేష్ యువత, మహిళలు మరియు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లస్టర్ నాయకులతో ముఖాముఖి సమావేశాలు, మహిళా కార్యకర్తలతో చర్చలు, పార్టీ భవిష్యత్ తీర్మానాలపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. అనంతరం కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేయబడినాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు పి. ముని శేఖర్ రెడ్డి (మైదుకూరు), అన్ని మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీ నాయకులు, స్థానిక నాయకులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, మార్కెట్ యార్డు చైర్మన్,౹ాఆజూ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.











## హైబ్రిడ్ విధానంలో మహానాడు గ్రాండ్ సక్సెస్ చంద్రబాబు

**మహానాడు తొలిరోజు విజయవంతమైందన్న సీఎం చంద్రబాబు**

**ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహణ**

**వర్చువల్‌గా హాజరైన 7.50 లక్షల మంది కార్యకర్తలు**

**23 నెలల పాలనపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాల నిర్దేశం**

**స్త్రీ శక్తి, యువగళం వంటి తీర్మానాలపై చర్చ**

**పల్లె వెలుగు మే 27**

తెలుగుదేశం పార్టీ మహానాడు తొలిరోజు కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడుకు విశేష స్పందన లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తొలిరోజే సుమారు 7.50 లక్షల మంది వర్చువల్‌గా హాజరై పసుపు పండుగను జయప్రదం చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ప్రతి ఏటా ఒకేచోట జరిగే మహానాడును ఈసారి 1,875 క్లస్టర్లకు విస్తరించామని చంద్రబాబు వివరించారు. "పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరిగి తిరగరాయడం టీడీపీకే సాధ్యమని మరోసారి నిరూపించామని అన్నారు. స్త్రీ శక్తి, కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవ వంటి కీలక తీర్మానాలపై చర్చించినట్లు తెలిపారు. మహానాడు వేదికగా తమ 23 నెలల పాలనను సమీక్షించుకున్నామని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. వర్చువల్ విధానంలోనూ ఇంత భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.





# చంద్రబాబు స్ఫూర్తిగానే ఆ సినిమా తీశారు: మహానాడులో కిరాక్ ఆర్పీ

టీడీపీ మహానాడుకు హాజరైన కిర్రాక్ ఆర్పీ

'ఒకేఒక్కడు' సినిమా చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని తీసిందేనని వెల్లడి

టీడీపీ సోషల్ మీడియా ఒక ఉద్యమంలా పనిచేస్తోందని వ్యాఖ్య



పల్లె వెలుగు మే 27

వైసీపీ తప్పుడు ప్రచారాలు చేసినా సంయమనంతో ఉంటున్నామని స్పష్టీకరణ అర్జున్ హీరోగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'ఒకేఒక్కడు' సినిమాకు స్ఫూర్తి టీడీపీ అధినేత చంద్రబాబేనని ఆ పార్టీ కార్యకర్త కిరాక్ ఆర్పీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు గారిని ఆదర్శంగా తీసుకునే ఆ సినిమా తీశారని ఆయన అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "అందరికీ నమస్కారం. ఈ రోజు మహానాడు వేదికపై నుంచి మాట్లాడుతున్నందుకు చాలా గర్వంగా ఉంది. ముందుగా ఇద్దరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ధన్యవాదాలు ఎవరికంటే... 1995లో పార్టీని కాపాడిన చంద్రబాబుకు, 2024లో రాష్ట్రాన్ని ఒక రాక్షసుడి నుంచి కాపాడిన ఆయన తనయుడు లోకేష్ కు. మన సోషల్ మీడియా సైన్యం గురించి నేను ప్రత్యేకంగా చెప్పాలి. వైసీపీ వాళ్లు చేసే తప్పుడు ప్రచారాలను, మార్ఫింగ్ వీడియోలను ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతూ నిజాలను ప్రజల ముందు ఉంచుతోంది మన సైన్యం. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఎంతో మంది పార్టీ కోసం పనిచేస్తున్నారు. అందుకే అంటాను, వైసీపీ వాళ్లది ఉద్యోగం అయితే, మనది ఉద్యమం. వైసీపీ వాళ్లు బూతులు మాట్లాడినా, నా భార్యపై తప్పుడు ప్రచారాలు చేసినా నేను సంయమనంతో ఉన్నాను. ఎందుకంటే, మన నాయకుడు లోకేష్ గారు మాకు స్పష్టంగా చెప్పారు.. "బూతులు, తప్పుడు ప్రచారం మన పసుపు సైన్యం నైజం కాదు" అని. వాళ్లు గూగుల్ డేటా సెంటర్‌కు మైండ్ అప్లై చేస్తే, మనం సోషల్ మీడియాను అప్లై చేశాం. కుప్పంకు నీళ్లు ఇచ్చారని వాళ్లు ప్రచారం చేసుకుంటే, మనం ఒకే ఒక్క వీడియోతో వాళ్లకు మైండ్ బ్లాంక్ అయ్యేలా చేశాం. వాళ్లు జులాయి సినిమాలో బ్రహ్మానందంలా వెంటనే దొరికిపోతారు. గ్రామ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు మన వాళ్లు పనిచేస్తున్నారు. పునర్విక విషయం అయినా, పాఠశాలలోని సమస్య అయినా, గల్ఫ్‌లో మహిళల కష్టాలైనా.. మేం సోషల్ మీడియాలో ట్యాగ్ చేసిన వెంటనే లోకేష్ గారు స్పందించి ఎందరికో సాయం చేశారు. ఇప్పుడు మన కర్తవ్యం ఒక్కటే. చంద్రబాబు గారు చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అందరం కలిసికట్టుగా పనిచేసి 2029లో కూడా తెలుగుదేశం జెండా ఎగరేద్దాం" అంటూ కిరాక్ ఆర్పీ పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ నాటిన మొక్కను చంద్రబాబు మహావృక్షంలా చేశారు -నక్కా ఆనందబాబు



సామాజిక న్యాయానికి కట్టుబడి దళితులకు కీలక పదవులు ఇచ్చారన్న ఆనందబాబు. దళితుల అభివృద్ధికి పున్నయ్య కమిటీ, ఎస్సీ కమిషన్ ఏర్పాటు టీడీపీ ఘనతే. జగన్ పాలనలో దళితులపై దమనకాండ కొనసాగిందని ఆరోపణ. దళితుల అభివృద్ధి ఎవరితో సాధ్యమో ఆలోచించాలని పిలుపు. టీడీపీ మహానాడులో నక్కా ఆనందబాబు ప్రసంగం మహానాడు వేదికగా టీడీపీ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఎస్సీ సంక్షేమంపై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన 'టీడీపీ' అనే మొక్కను, నేడు చంద్రబాబు ఒక మహావృక్షంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. "పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు దళితులకు కీలక పదవులు కట్టబెట్టి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని ఆనందబాబు గుర్తుచేశారు. దళితులలోని 59 కులాలకు న్యాయం చేసేందుకు వర్గీకరణకు మద్దతు ఇవ్వడంతో పాటు, వారి స్థితిగతుల మెరుగుదలకు జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి, సూచనలను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమేనని వివరించారు. తెలుగుదేశం పార్టీ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు దళితులకు కీలక పదవులు కట్టబెట్టి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని ఆనందబాబు గుర్తుచేశారు. ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు దళితులకు కీలక పదవులు కట్టబెట్టి, వారిని ఉన్నత రాష్ట్రంలో తొలిసారిగా ఎస్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, దళితుల హక్కుల పరిరక్షణకు చంద్రబాబు బాటలు వేశారని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ విద్య అవకాశాలు కల్పించామని, దళితవాడల్లో సీసీ రోడ్లతో మౌలిక వసతులు మెరుగుపరిచామని చెప్పారు. ఇదే సమయంలో, జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఎవరి పాలనలో దళితులకు నిజమైన అభివృద్ధి, అవకాశాలు, గౌరవం లభించాయో దళిత సోదరులు ఆలోచించుకోవాలని నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు.

# టీడీపీ పుట్టకముందు ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడుంది -నజీర్ అహ్మద్

టీడీపీ వల్లే ముస్లింలకు రాజకీయ గుర్తింపు లభించిందన్న నజీర్ అహ్మద్

మైనార్టీ సంక్షేమ బడ్జెట్‌ను రూ. 6,090 కోట్లకు పెంచిన కూటమి ప్రభుత్వం

వక్ఫ్ బోర్డు ఆస్తులను పకడ్బందీగా కాపాడుతున్నామని వెల్లడి

నెల్లూరు రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించాం

హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ. లక్ష ఆర్థిక సహాయం

టీడీపీ మహానాడులో నజీర్ అహ్మద్ ప్రసంగం



పల్లె వెలుగు మే 27

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించక ముందు రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడ ఉందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆయన అన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడు2026 కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎంతో మంది మైనార్టీ సోదరులను చేరదీసి, వారికి రాజకీయ జీవితాన్ని, ఉన్నత పదవులను కల్పించిన ఘనత టీడీపీదేనని స్పష్టం చేశారు. మైనార్టీల సంక్షేమం విషయంలో తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నజీర్ అహ్మద్ వివరించారు. 2025-26 బడ్జెట్‌లో మైనార్టీల కోసం రూ. 5,334 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది (2026-27) బడ్జెట్‌లో ఆ కేటాయింపులను ఏకంగా రూ. 6,090 కోట్లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం జీవో 47 అడ్డుపెట్టుకుని వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేయాలని చూస్తే, తమ ప్రభుత్వం ఆ ఆస్తులను పకడ్బందీగా కాపాడుతోందని తెలిపారు. వైసీపీ హయాంలో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కడప హౌస్ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించి, నేడు సర్వాంగ సుందరంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు. విద్య, సాంస్కృతిక రంగాల్లోనూ మైనార్టీలకు అండగా నిలుస్తున్నామని నజీర్ అహ్మద్ అన్నారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ. 2.5 కోట్లు విదిలిస్తే, తమ కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 10 కోట్లు మంజూరు చేసి ఉర్దూ భాషను గౌరవించిందన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా గత ప్రభుత్వంలా కాకుండా, ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. దాదాపు 4.5 లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లులకు ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. వెనుకబడిన నూర్ బాషా/దూదేకుల కులస్థుల కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది 2,001 మంది యాత్రికులను ప్రభుత్వ ఖర్చులతో పవిత్ర హజ్ యాత్రకు పంపించామని, యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరికీ రూ. లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడేది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు.

# మహానాడులో హైలైట్ -టీడీపీకి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన వేమిరెడ్డి దంపతులు

టీడీపీ మహానాడుకు తొలిరోజే రూ.12 కోట్ల విరాళాలు

రూ. 5 కోట్లు ప్రకటించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు

వివిధ తీర్మానాలపై 48 మంది నేతల ప్రసంగాలు

మహానాడులో ప్రసంగించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

సూపర్ సిక్స్ పథకాలను చూసి గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శ



పల్లె వెలుగు మే 27

అమరావతిలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తొలిరోజే విరాళాల వెల్లువ కురిసింది. పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తూ పలువురు నేతలు భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ముఖ్యంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రూ. 5 కోట్ల భారీ విరాళం ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. వీరి ప్రకటన మహానాడులో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ క్లస్టర్ నెం.3 మహానాడులో పాల్గొనగా, ప్రశాంతి రెడ్డి మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మహానాడులో పాల్గొన్నారు. తొలిరోజు మహానాడు ముగిసేసరికి పార్టీకి సుమారు రూ. 12 కోట్ల విరాళాలు అందాయి. వేమిరెడ్డి దంపతుల తర్వాత ఎంపీ సానా సతీష్ రూ. 1.5 కోట్లు ప్రకటించారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, భాష్యం రామకృష్ణ తలో కోటి రూపాయల చొప్పున విరాళం అందించారు. మరోవైపు, మహానాడులో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సూపర్ సిక్స్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ పవర్‌లా పనిచేస్తున్నాయని, దీనిని చూసి గొడ్డలి పార్టీ (వైసీపీ) ఓర్వలేక దుష్ప్రచారం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. మహానాడు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, "తల్లికి వందనం" కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికే ఈ పథకాన్ని పరిమితం చేసిందని తెలిపారు. దాదాపు 4.5 లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లులకు ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. "స్త్రీశక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. "దీపం-2" ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తుంటే లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.38 లక్షల మంది ముస్లిం అవ్వాతాతలకు పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 3,511 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంస్కృతిని గౌరవించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని నజీర్ అహ్మద్ అన్నారు. నెల్లూరు బారా షాహీద్ రొట్టెల పండుగకు రూ. 10 కోట్లు విడుదల చేయడమే కాకుండా, దాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. తెలుగుదేశం హయాంలో 342 షాదీ ఖానాలు నిర్మిస్తే, వైసీపీ ఐదేళ్లలో కేవలం రెండు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో "యువగళం" ద్వారా రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. డీఎస్సీ నియామకాలు, పరిశ్రమల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో యువతకు భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లోనూ అది రిపీట్ అవ్వాలి –మహానాడులో చంద్రబాబు

**మంగళగిరిలో టీడీపీ హైబ్రిడ్ మహానాడు**

**వచ్చే ఎన్నికల్లో 2024 విజయాన్ని పునరావృతం చేయాలని శ్రేణులకు చంద్రబాబు పిలుపు**

**జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ నేతలకు సూచన**

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం**

**రాబోయే తరం కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేసిన సీఎం**

**రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి**



పల్లె వెలుగు మే 27

2024 సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన అద్భుత విజయాన్ని రాబోయే ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలని, ఇందుకోసం మిత్రపక్షాలతో కలిసికట్టుగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రారంభమైన టీడీపీ వార్షిక మహానాడులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. అహం వీడి జనసేన, బీజేపీ నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఏవైనా పార్టీకి గెలుపే ముఖ్యమని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల కోసం పనిచేస్తూ, గెలుపే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు సామాజిక భద్రతా పింఛన్ల కింద రూ. 63,000 కోట్లు పంపిణీ చేశామని, సంక్షేమ రంగంలో ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవాన్ని నిలబెట్టేందుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం నుంచి 'తల్లికి వందనం' పథకం వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు టీడీపీ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహిస్తున్నప్పటికీ, స్ఫూర్తి, సిద్ధాంతాలు మాత్రం మారలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తిండి, గూడు, భద్రత అనే ప్రాథమిక అవసరాలను అందించే సంక్షేమ సూత్రాలపైనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. 'విజన్ పాలిటిక్స్'ను ప్రవేశపెట్టింది టీడీపీయేనని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల పునరుజ్జీవనానికి ప్రతీక అని ఆయన అన్నారు. "దేశ గౌరవానికి జాతీయ జెండా ఎలాగో, తెలుగు ప్రజల గౌరవానికి, ఆత్మగౌరవానికి పసుపు జెండా ప్రతీక వంటిది" అని ఆయన ఉద్ఘాటించారు. గత 45 ఏళ్లుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం టీడీపీ నిరంతరం పోరాడుతోందని, దాడులు, హింస, హత్యారాజకీయాలు, తప్పుడు కేసులు ఎదురైనా ప్రజల పక్షాన తమ పోరాటం ఆగలేదని అన్నారు. టీడీపీ కేవలం తక్షణ ఎన్నికల రాజకీయాల కోసం కాకుండా, తరతరాల మార్పు కోసం పనిచేసే ఒక రాజకీయ ఉద్యమం అని చంద్రబాబు అభివర్ణించారు. "మేము వచ్చే ఎన్నికల కోసం కాదు, వచ్చే తరం కోసం పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జెన్ జెడ్, జెన్ ఆల్ఫా, యువతరం ఆకాంక్షల చుట్టూ రాష్ట్ర ప్రభుత్వ దీర్ఘకాలిక దార్శనికత రూపుదిద్దుకుంటోందని సంకేతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు గమ్యస్థానంగా మారుస్తామని చంద్రబాబు ప్రకటించారు. యువతను వ్యవస్థాపకత, ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తామన్నారు. "ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త", స్టార్టప్‌ల ప్రోత్సాహం, మెగా డీఎస్సీ, ఉద్యోగ కల్పన లక్ష్యాలు వంటివి యువతకు అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన ప్రణాళికలో భాగమని వివరించారు. కేవలం 23 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 11.27 లక్షల కోట్ల విలువైన 282 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రేర్ ఎర్త్ మినరల్ ప్రాజెక్టులతో పాటు ఐదో తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి వస్తోందని తెలిపారు. "ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేశాం. తిరుపతికి రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టు రావడానికి మా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే కారణం" అని చంద్రబాబు వివరించారు. తెలుగుదేశం పార్టీ మహానాడు తొలిరోజు కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడుకు విశేష స్పందన లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తొలిరోజే సుమారు 7.50 లక్షల మంది వర్చువల్‌గా హాజరై పసుపు పండుగను జయప్రదం చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ప్రతి ఏటా ఒకేచోట జరిగే మహానాడును ఈసారి 1,875 క్లస్టర్లకు విస్తరించామని చంద్రబాబు వివరించారు. తిరిగి తిరగరాయడం టీడీపీకే సాధ్యమని మరోసారి నిరూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శక్తి, కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవ వంటి కీలక తీర్మానాలపై చర్చించినట్లు తెలిపారు. మహానాడు వేదికగా తమ 23 నెలల పాలనను సమీక్షించుకున్నామని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. వర్చువల్ విధానంలోనూ ఇంత భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 23 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 11.27 లక్షల కోట్ల విలువైన 282 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రేర్ ఎర్త్ మినరల్ ప్రాజెక్టులతో పాటు ఐదో తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి వస్తోందని తెలిపారు. "ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేశాం. తిరుపతికి రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టు రావడానికి మా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే కారణం" అని చంద్రబాబు వివరించారు.

# డబ్బులు ఎక్కువ -ఇసుక తక్కువ

**మా నష్టాన్ని ఎవరు పూడ్చుతారు?.**

**బత్తా డిమాండ్ చేస్తున్న డ్రైవర్లు... ఇవ్వకుంటే బెదిరింపులు**

**చెల్లించిన డబ్బులకు రావాల్సిన ఇసుక రావడం లేదంటూ బిల్డర్ల ఆందోళన**

పల్లె వెలుగు మే 27



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలు చేసుకునేందుకు ఇసుకను ఆన్లైన్లో బుక్ చేస్తే ఆన్ లైన్ లో చూపించిన వెయిట్ రావడం లేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బిల్డర్ ఫారూఖ్, తాఫీ పనివార్ల సంఘం అధ్యక్షులు రెబల్ శ్రీనివాస్ లు ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఆన్లైన్లో బుక్ చేసుకునే సమయంలో ఐదు టన్నుల ఇసుకకు 4319 రూపాయలు చెల్లించామని కానీ మాకు మూడున్నర నుంచి నాలుగు టన్నులు మాత్రమే ఇసుక రావడంతో సుమారు టన్నుపైన ఇసుక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డబ్బులకు సరిపడా ఇసుక రాకపోవడంతో ట్రిప్పుకు వెయ్యి రూపాయల చొప్పున తాము 500 ట్రిపుల వరకు ఇప్పటి వరకు బుక్ చేసుకొని దిగుమతి చేసుకన్నామని సుమారు 5 లక్షల రూపాయలు నష్టపోయామని అన్నారం ఆన్లైన్లో చూపించిన ధరను మేము చెల్లిస్తున్నప్పుడు మాకు రావాల్సిన వెయిట్ ఇసుక ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బుధవారం తమ వద్దకు మూడు ట్రాక్టర్లు రాగా వెయిట్ వేయిస్తే మూడు ట్రాక్టర్లలో కూడా టన్నుకు పైగా ఇసుక తక్కువగా ఉందన్నారు. ఇసుక తక్కువ వస్తుందని నిరూపించేందుకు వే బ్రిడ్జ్ కాంటాలు కూడా వేయించి పరిశీలించామన్నారు. ఇది కాకుండా ఇసుక తీసుకువచ్చిన డ్రైవర్లు 200 రూపాయల బత్తా డిమాండ్ చేస్తున్నారని బత్తా ఇవ్వకుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తాము ఆన్లైన్లో చూపిన డబ్బులు చెల్లిస్తున్నప్పుడు డ్రైవర్లకు బత్తా ఎందుకు ఇవ్వాలని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి ఇసుక ఎందుకు తక్కువ వస్తుందో తగిన విచారణ చేసి మాకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో పాటు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారి వెంట సాజిద్ ఖాన్, ఇతర బిల్డర్లు మేస్త్రీలు ఉన్నారు.

# సన్‌రైజర్స్‌ను ముంచిన వైభవ్, ఆర్చర్

**- క్వాలిఫయర్ -2లో రాజస్థాన్**

ఓపెనర్ల నుంచి ఆరో బ్యాటర్ వరకూ అందరూ దంచికొట్టగల సమర్థులే. ఇదివరకే తమ వైల్డ్‌ఫైర్ ఆటతో ఐపీఎల్ రికార్డు స్కోర్‌ను షేక్ చేసిన రికార్డు ఉండనే ఉంది. ఇంకేముంది ఎలిమినేటర్‌లో 244 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉఫ్‌మనిపిస్తుందనుకుంటే.. అనూహ్యంగా కుప్పకూలింది. ఓపెనర్ల నుంచి ఆరో బ్యాటర్ వరకూ అందరూ దంచికొట్టగల సమర్థులే. ఇదివరకే తమ వైల్డ్‌ఫైర్ ఆటతో ఐపీఎల్ రికార్డు స్కోర్‌ను షేక్ చేసిన రికార్డు ఉండనే ఉంది. ఇంకేముంది ఎలిమినేటర్‌లో 244 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉఫ్‌మనిపిస్తుందనుకుంటే.. అనూహ్యంగా కుప్పకూలింది. పదిహేనేళ్ల వైభవ్ సూర్యవంశీ(97) ఊచకోతతో డీలా పడిన హైదరాబాద్‌ను జోఫ్రా ఆర్చర్(58–3) పవర్ ప్లేలోనే పడగొట్టాడు. ఓపెనర్లను ఇషాన్(33) ఔట్ చేసి మ్యాచ్‌ను రాజస్థాన్ వైపు తిప్పాడు. నితీశ్ రెడ్డి(38) కాసేపు నిలబడినా ఆరెంజ్ ఆర్మీ ఘోర ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. అదిరే విక్టరీ కొట్టిన రాజస్థాన్ మే 29న క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌ను ఢీకొట్టనుంది.

# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి -మున్సిపల్ చైర్ పర్సన్ సునీత

కేసముద్రం, పల్లె వెలుగు మే 27



మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీతవెంకన్న అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సఖి (బాలికల, స్త్రీల) పై అవగాహన కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింసను అపుదాం, వారికి అండగా ఉందామని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కుటుంబంలో గానీ, సమాజంలో గానీ మహిళలపై హింస, వివక్ష జరిగితే వెంటనే స్పందించాలని కోరారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫాక్సో కేసు గురించి అందరిలో అవగాహన రావాలన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మహిళల కోసం మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమారి, మహబూబాబాద్ జిల్లా సఖీ సభ్యురాలు శ్రావణి, వార్డ్ కౌన్సిలర్లు ఉమ, విజయ, డాక్టర్ స్పందన, లాయర్ ఉష, అంగన్వాడీ టీచర్లు, మున్సిపాలిటీ ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వుతున్న విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు

కేసముద్రం, మే 27 పల్లె వెలుగు

కోరుకొండపల్లి గ్రామ ఊరచెరువులో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా మట్టి తవ్వుతున్న విషయంపై బుధవారం జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలోని ఊరచెరువు 83 ఎకరాల విస్తీర్ణం కలిగి, 400 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ఈ చెరువులో గత వారం రోజుల నుంచి అక్రమంగా చెరువు మట్టిని తవ్వుతున్నారు. తవ్విన మట్టిని ఈ ప్రాంతంలో కాకుండా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం అక్రమంగా తరలిస్తున్నారు. చెరువులో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పగలు, రాత్రి తేడా లేకుండా యంత్రాలతో కొలతలు లేకుండా మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వుతున్నారు. చెరువులో ఏడు నుంచి ఎనిమిది అడుగుల లోతు మట్టిని తవ్వారు. తవ్విన గుంతల్లో నీరు నిండితే మనుషులు, పశువులు పడి చనిపోయే ప్రమాదం ఉంది. అలాగే చెరువు యొక్క నీటి సామర్థ్యంలో తేడా వచ్చి, చెరువు కట్టకు కూడా ప్రమాదం పొంచి ఉంది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా చెరువుమట్టిని తవ్వుతున్న వారిని వెంటనే అడ్డుకొని చెరువును కాపాడాలని కలెక్టర్ ను వేడుకున్నారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో బీరం రాంమ్మోహన్ రెడ్డి, చొప్పరి శేఖర్, పనికర కొమురయ్య. దాసరి సాయిలు తదితరులు ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com